# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

శనివారం, 11 జనవరి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## డ్యాంలో దిగి.. ఫొటోలు దిగుతూ.. ఐదుగురు మృతి



గజ్వేల్/ముషీరాబాద్, జనవరి 11: సంక్రాంతి పండగ వేళ ఐదు కుటుంబాల్లో పెను విషాదం నెలకొంది. సెలవుల్లో స్నేహితులతో కలిసి సిద్దిపేట జిల్లా కొమురవెల్లి జాతర, కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌కు వెళ్లి ఆనందంగా గడుపుతామనుకున్న వారికి ఇదే చివరి యాత్రగా మిగిలింది. కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో సరదాగా ఫొటోలు తీసుకుంటుండగా ఐదుగురు స్నేహితులు నీళ్లలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ నియోజకవర్గం భోలక్‌పూర్ ఇందిరానగర్ ఫస్ట్ వెంచర్‌కు చెందిన ధనుష్ (20), లోహిత్ (17), బన్సీలాల్‌పేటకు చెందిన చీకట్ల దినేశ్వర్ (17), అత్తాపూర్‌కు చెందిన సుతార్ సాహిల్ (19), ఖైరతాబాద్ చింతల్ బస్తీకి చెందిన జతిన్(17) స్నేహితులు.



# ఉస్మానియా నెలాఖరుకల్లా శంకుస్థాపన

### కొత్త దవాఖాన నిర్మాణానికి ఏర్పాట్లు చేయండి

**భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డిజైన్లు ఉండాలి**

**అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, జనవరి 11:** ఈ నెలాఖరులోగా ఉస్మానియా దవాఖాన కొత్త భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఉస్మానియా కొత్త దవా ఖాన భవనం నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యారోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు నమూనా మ్యాప్‌లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఆ మ్యాప్‌లలో పలు మార్పులు, చేర్పులను సీఎం సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా భవన నిర్మాణం ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరా లను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని వెల్లడించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలని స్పష్టంచేశారు. అత్యాధునిక వసతు లతోపాటు రోగుల సహాయకులు సేద తీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడా లని చెప్పారు. కార్పొరేట్ దవాఖానలకు ధీటుగా అత్యా ధునిక వసతులతో భవన నిర్మాణం ఉండేలా ప్రణాళి కలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలని చెప్పారు.

# హారన్ల మోత!

### రద్దీగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు

**సొంతూళ్లకు పయనమైన నగరవాసులు**

**రాష్ట్ర వ్యాప్తంగా 6,432 బస్సుల ప్రత్యేక బస్సులు**

**కిటకిటలాడిన మెట్రో సర్వీసులు. టోల్‌ప్లాజాల వద్ద భారీగా ట్రాఫిక్**



**హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 11:** సంక్రాంతి పండుగ నేపథ్యంలో హైదరాబాద్ నగరవాసులు పెద్దసంఖ్యలో సొంతూళ్లకు పయనం అయ్యారు. దీంతో శనివారం ఉదయం నుంచే బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిక్కిరిసి పోయాయి. మధ్యాహ్నం వరకూ మెట్రో రైళ్లు కిటకిటలాడాయి. నగరం నుంచి బయటకి వెళ్లే పాయింట్ల వద్ద ఎక్కడ చూసినా బస్సులు, కార్లే కనిపించాయి. ఆ ప్రాంతాలలో వాహనాల హారన్ల మోతలు దద్దరిల్లాయి. తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి అతిపెద్ద పండుగ కావడంతో ప్రజలు వారి స్వగ్రామాలకు వెళ్లేందుకు టీజీఆర్టీసీ రాష్ట్ర వ్యాప్తంగా 6,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. అందులో హైదరాబాద్ సిటీ జోన్ నుంచి గతేడాది 2,567 బస్సులను ఆర్టీసీ నడపగా, ఈ ఏడాది 3,008 బస్సులను కేటాయించారు. ఈ బస్సులను ఈ నెల 7 నుంచే ఆర్టీసీ అందుబాటులో ఉంచగా .. 10 నుంచి 13 వరకూ నగరం నుంచి అత్యధిక సంఖ్యలో - మిగతా 2వ పేజీలో


# కొత్త కంపెనీలు బీర్లు..

**ఫిబ్రవరిలో ఎంపిక పూర్తి.. మార్చిలో కొత్త సరుకు**

**దరఖాస్తులకు త్వరలో నోటిఫికేషన్.. సంస్థల ఎంపికలో పారదర్శకత**

**నాణ్యత, ప్రమాణాలకు పెద్దపీట.. ధరలపై కమిటీ సిఫార్సుల పరిగణన**

హైదరాబాద్, జనవరి 11: రాష్ట్రంలో త్వరలోనే కొత్త బ్రాండ్లతో కూడిన బీర్లు రానున్నాయి. ఈ మేరకు బీర్ల ఉత్పత్తి కోసం మద్యం కంపెనీలను ఆహ్వానించాలని.. దరఖాస్తులకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫిబ్రవరిలోపు కంపెనీలను ఖరారు చేసి, మార్చి నుంచే కొత్త బ్రాండ్లు షాపుల్లోకి వచ్చే విధంగా ముందుకెళ్లాలని నిర్ణయించింది. ప్రభుత్వం బకాయిలు చెల్లించడం లేదంటూ రాష్ట్రంలోని ప్రముఖ బీర్ల తయారీ కంపెనీ యునైటెడ్ - మిగతా 2వ పేజీలో



# ఆర్ఆర్ఆర్ దక్షిణం నిర్మాణానికి కేంద్రం ఓకే!

**రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తికి ఆమోదం**

**పెరిగిన దూరం.. గతంలో 189 కి.మీ**

**ప్రస్తుతం 200 కిలోమీటర్లకు చేరిక**

**డీపీఆర్ కోసం మళ్లీ టెండర్ల పిలుపు**

**ఫిబ్రవరి 9వ తేదీ వరకు గడువు**

**హైదరాబాద్, జనవరి 11:** రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణభాగం పనులను కూడా కేంద్రమే చేపట్టనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం తన ఆమోదాన్ని సూత్రప్రాయంగా తెలియజేసినట్టు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగాన్ని కేంద్రం ఆధ్వర్యంలోనే నిర్మిస్తున్న నేపథ్యంలో దానికి సమాంతరంగా దక్షిణభాగాన్ని కూడా నిర్మించాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి లేఖ రాసింది. రహదారికి అవసరమైన భూ సేకరణతోపాటు, సేకరించిన భూములకు చెల్లించే పరిహారంలో రాష్ట్రం వాటాగా 50 శాతం ఇస్తామని తెలిపింది. రహదారి మార్గాన్ని ఖరారు చేసే అలైన్‌మెంట్‌కు, భూసేకరణకు అనుమతి ఇవ్వాలని కోరింది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం తాజాగా ఆర్ఆర్ఆర్ దక్షిణభాగాన్ని నిర్మించేందుకు అంగీకారం తెలిపినట్లు సమాచారం. ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం - మిగతా 2వ పేజీలో

## ఫిబ్రవరి 20-28 మధ్య

# భూభారతి అమలు


### త్వరలో ప్రెస్ అకాడమీ, జర్నలిస్టు యూనియన్లతో భేటీ

**సత్వర అమలుకు కసరత్తు**

**అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు**

**26న 4 సంక్షేమ పథకాలు**

**మంత్రి పొంగులేటి వెల్లడి**



**ఖమ్మం, జనవరి 11:** ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం ఫిబ్ర వరి 20 నుంచి 28వ తేదీ మధ్యలో పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కసరత్తు వేగవంతం చేశామని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. చట్టాన్ని గవర్నర్ ఆమోదించారని, చట్టంలో ఎలాంటి తప్పిదాలు జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపా రు. ఖమ్మంలోని ఎస్సార్ కన్వెన్షన్‌లో శనివారం మీడియా సమావేశంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి మంత్రి వివరించారు. పకడ్బందీగా, పక్కాగా అమలయ్యే చట్టంలా భూభారతి నిలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఎలాంటి లొసుగులు లేకుండా పక్కా రూల్స్ రూపొందించామని, కీలకమైన ల్యాండ్ అప్పీల్ అథారిటీని ఏర్పాటుచేశామని తెలిపారు. రైతులకు ఇది ఎంతో మేలు చేస్తుందని ఉద్ఘాటించారు. సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ నుంచి కలెక్టర్ వరకు అప్పీల్ చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. భూభారతిలో ఉన్న అనుభవదారు కాలం వల్ల పట్టాదారులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారి హక్కులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని భరోసా ఇచ్చారు.

**పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం**

పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యమని.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతాయని మంత్రి పేర్కొన్నా రు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదోడి కళ్లల్లో ఆనందం చూసేందుకు గణతంత్ర దినోత్సవం రోజు నాలుగు పథకాల అమలుకు శ్రీకారం చుడుతున్నామన్నారు. జనవరి 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జారీ పథకాలను ప్రారంభిస్తున్న ట్టు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు పెట్టి, ఈ పథకాలపై చర్చిం చి, లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన వివరాలను ప్రదర్శించనున్నట్టు చెప్పారు. వ్యవసాయం యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా ఎకరాకు రూ.12 వేలను అందజేస్తామని స్పష్టంచేశారు.

**రెండు విడతల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

భూమి లేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇచ్చే ఇందిర మ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని రెండు విడతల్లో అమలు చేయనున్నట్టు పొంగులేటి తెలిపారు. ఒక్కో విడతకు రూ.6 వేలు చొప్పున కూలీలకు సాయం అందజేయనున్నట్టు ప్రకటించారు. 2023-24 సంవ త్సరానికి ఉపాధిహామీ పథకం కింద కనీ సం 20 రోజుల పనిచేసిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప జేస్తామని చెప్పారు. కేవలం - 2వ పేజీలో



# సబ్‌ప్లాన్ అమలు బాధ్యత నాదే

**ఐటీడీఏలకు పునరుజ్జీవం తెస్తాం**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**నల్లగొండ, జనవరి 11:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం తప్పక అమలుచేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, అమలు బాధ్యత సైతం తానే తీసుకుంటానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తాను డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న సమయంలోనే సబ్ ప్లాన్ చట్టం రూపుదిద్దుకుందని గుర్తుచేశారు. చట్టంపై తనకు పరిపూర్ణ అవగాహన ఉన్నదని చెప్పారు. బడ్జెట్‌లో ఐటీడీఏలకు భారీగా నిధులు కేటాయించి పునరుజ్జీవం తెస్తామని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్‌లో ట్రైకార్ ఆధ్వర్యంలో వారంరోజులుగా కొనసాగుతు న్న ఆదివాసీ, గిరిజన కాంగ్రెస్ ప్రతినిధుల రాజకీయ శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం ఈ కార్యక్రమానికి హాజరై శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందించి మాట్లాడారు. ఇందిరమ్మ ఆత్మీ య భరోసా పథకం కింద భూమిలేని పేదల ఖాతాల్లో ఈ నెల 26 నుంచి ప్రభుత్వం రూ.12 వేలు జమచేయనున్నట్లు తెలిపారు.

వాయిస్ టుడే
జనాగ్రహం-మనసేతం
హైదరాబాద్
ఆదివారం, 12 జనవరి, 2025

## భువనగిరి బీఆర్ఎస్ కార్యాలయంపై
# కాంగ్రెస్ శ్రేణుల దాడి

ఫర్నీచర్ ధ్వంసం చేసిన కార్యకర్తలు

పోలీసులకు బీఆర్ఎస్ ఫిర్యాదు.. రోడ్డెక్కి ఆందోళన

ఇందిరమ్మ రాజ్యంలో గూండాయిజమా?: కేటీఆర్

ప్రశ్నలకు జవాబు చెప్పలేక.. దాడులా: హరీశ్‌రావు

కాంగ్రెస్ డీఎన్ఏలోనే ద్వేషం, హింస: కవిత



**భువనగిరి టౌన్, జనవరి 11:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు దాడి చేసి ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కార్యాలయం ముందు బైఠాయించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి రామకృష్ణారెడ్డి శనివారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఎంను దూషిస్తూ 'రండ.. రండ' అంటూ పలుమార్లు చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇవి తీవ్ర దుమారాన్ని లేపాయి. దీంతో ఆగ్రహించిన కాంగ్రెస్ శ్రేణులు ఈ దాడులకు దిగాయి. బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంగ ప్రవీణ్, వస్తువుల సాయి, అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు మద్దం వాసుదేవరెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుర్పంగ చందు తదితరులపై చర్యలు తీసుకోవాలంటూ పైళ్ల శేఖర్‌రెడ్డి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ కె సురేషకుమార్ తెలిపారు. కాగా, దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్డెక్కారు. నిరసన ర్యాలీ నిర్వహించి రహదారిపై బైఠాయించి, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

### ఇందిరమ్మ రాజ్యమంటూ గుండాయిజమా?: కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 11:** బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడిని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గుండారాజ్యం చెలాయిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు, కార్యకర్తల జోలికి వస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

### ప్రశ్నలకు సమాధానం చెప్పలేక.. దాడులా: హరీశ్ రావు

తమ పార్టీ నాయకులు వేసిన ప్రశ్నలకు జవాబు చెప్పలేని కాంగ్రెస్ నాయకత్వం దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్ మాటలతో దాడులు చేస్తుంటే.. ఆ పార్టీ నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ట్విటర్‌లో ప్రశ్నించారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల దాడిని ఎమ్మెల్సీ కవిత ఖండించారు. కాంగ్రెస్ డీఎన్ఏలోనే ద్వేషం, హింస, విధ్వంసం ఉందన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి నో టికెట్

నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రతిష్ఠాత్మకంగా పరిగణిస్తున్న కాంగ్రెస్ పార్టీ

పరిశీలనలో నలుగురి పేర్లు.. ఈ వారంలోనే నిర్ణయం

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు!



**హైదరాబాద్, జనవరి 11:** నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ఈసారి టికెట్ దక్కట్లేదా? ఆ సీటుకు కాంగ్రెస్ పార్టీ, మరో అభ్యర్థిని నిలబెట్టనుందా? ఈ ప్రశ్నలకు గాంధీభవన్ వర్గాలు అవుననే అంటున్నాయి. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి 2019లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన జీవన్‌రెడ్డి.. ప్రస్తుతం మండలిలో కాంగ్రెస్ సభా పక్ష నేతగా కొనసాగుతున్నారు. ఆయన పదవి కాలం మార్చి 29తో ముగియనుంది. ఇటీవల జరిగిన పార్టీ ముఖ్యనేతల సమావేశంలోనూ ఈ సీటుకు జీవన్‌రెడ్డినే అభ్యర్థిగా అధిష్ఠానానికి ప్రతిపాదించాలన్న నిర్ణయం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో సిట్టింగ్ సీటును నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్ఠాత్మకంగా మారింది. ఈ సీటును గెలుచుకునేందుకు అభ్యర్థి పెద్ద ఎత్తున ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉంది. జీవన్‌రెడ్డి ఆర్థిక స్థోమతను బట్టి పెద్ద మొత్తంలో వెచ్చించలేరనే భావనతో ఇతరుల పేర్లు పరిశీలిస్తున్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి, పార్టీ నేతలు ప్రసన్న హరికృష్ణ, వెల్చాల రాజేందర్‌రావు, మాజీ డీఎస్పీ గంగాధర్ పేర్లు ప్రధానంగా పరిశీలనలో ఉన్నాయి. నాలుగు ఉమ్మడి జిల్లాల స్థానిక నాయకత్వాలను సంప్రదించిన తర్వాత అధిష్ఠానానికి టీపీసీసీ ప్రతిపాదన పంపనుంది. వారం రోజుల్లోనే ఈ ప్రక్రియ పూర్తి కానుందని, అధిష్ఠానం.. అభ్యర్థిని ఖరారు చేసి ప్రకటించనుందని పార్టీ వర్గాలు తెలిపాయి. టీచర్ ఎమ్మెల్సీల ఎన్నికలకు సంబంధించి మిత్రపక్ష పార్టీలకు చెందిన టీచర్ యూనియన్‌ల అభ్యర్థులకు మద్దతివ్వాలన్న యోచన చేస్తున్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలన్నదానిపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల అభిప్రాయాలు తీసుకుని నిర్ణయం చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ తెలిపారు.

# కొండపోచమ్మసాగర్ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలి: కేసీఆర్

మృతుల కుటుంబాలకు 15 లక్షల పరిహారం ఇవ్వాలి: హరీశ్

ప్రభుత్వం తగు ఆర్థికసాయం చేయాలి: కేటీఆర్, కవిత

ఘటనపై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి

**హైదరాబాద్, గజ్వేల్, న్యూఢిల్లీ, జనవరి 11:** కొండపోచమ్మసాగర్ జలాశయంలో మునిగి ఐదుగురు యువకులు మరణించడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొండపోచమ్మ సాగర్‌లో యువకుల మృతి పట్ల కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రిజర్వాయర్ పరిసర ప్రాంతాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలని సిద్దిపేట పోలీసు కమిషనర్‌కు సూచించారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొండపోచమ్మ సాగర్ జలాశయంలో యువకుల మృతి తన హృదయాన్ని కలచివేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు.

# కొత్త కంపెనీలు బీర్లు..

(మొదటి పేజీ తరువాయి)

బ్రూవరీస్(యూబీ) బీర్ల ఉత్పత్తిని నిలిపివేసిన విషయం తెలిసిందే. బీర్ల విక్రయాల్లో ఈ కంపెనీ దాదాపు 70శాతం వాటా కలిగి ఉండటంతో రాష్ట్రంలో త్వరలో బీర్ల కొరత ఏర్పడే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఖజానాకు అధిక ఆదాయం కావాల్సినప్పుడల్లా గత ప్రభుత్వం ?మద్యం ధరలు పెంచి వినియోగదారులపై భారం మోపింది. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ధరలు పెంచలేదు. పెంచాల్సిందే అంటూ మద్యం తయారీదారులు పేర్కొనడం.. ప్రభుత్వాన్ని నియంత్రించాలని చూడటమే అవుతుంది. అలాంటి బ్లాక్‌మెయిలింగ్ బెదిరింపులకు ప్రభుత్వం తలొగ్గదు" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మద్యం సరఫరా చేసేందుకు ముందుకొచ్చే కంపెనీలను ఎంపిక చేసేందుకు పారదర్శక విధానం పాటించాలని, దరఖాస్తులను నిశితంగా పరిశీలించాలని, ప్రధానంగా కంపెనీల నాణ్యత ప్రమాణాలనూ పరిగణనలోకి తీసుకోవాలని, ఎలాంటి వివాదాలకు తావివ్వొద్దని అధికారులను సీఎం ఆదేశించారు. కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులు తీసుకునేందుకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని, నెల రోజుల గడువు ఇవ్వాలని సూచించారు. కొత్త బ్రాండ్లు సరఫరా చేసేందుకు సులభతర వాణిజ్య విధానం అనుసరించాలని చెప్పారు. ఇటీవల యునైటెడ్ బేవరేజెస్ కంపెనీ బీర్ల రేట్లను 33.1 శాతం పెంచాలని ఒత్తిడి చేసిందని సీఎం దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదని పరోక్షంగా యూబీ కంపెనీని ఉద్దేశించి పేర్కొన్నట్లు తెలిసింది. ప్రత్యామ్నాయ అవకాశాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఏపీ, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న బీర్ల ధరలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. హైకోర్ట్ రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని త్రిసభ్య ధరల నిర్ణయ కమిటీ (ప్రైస్ ఫిక్సేషన్ కమిటీ) నివేదిక ఆధారంగా ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. గత ఏడాదిగా ఎక్సైజ్ శాఖకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు క్రమంగా క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. కాగా ప్రస్తుతం రాష్ట్రంలో 9 మద్యం, 6 బీర్ల తయారీ కంపెనీలున్నాయి. మొత్తం 51 కంపెనీలు 1031 రకాల మద్యాన్ని తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ (టీజీబీసీఎల్)కు సరఫరా చేస్తున్నాయి. కొత్త కంపెనీలను ఆహ్వానించడంతో మరిన్ని కంపెనీలు, మరిన్ని కొత్త మద్యం బ్రాండ్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ, కమిషనర్ హరికిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# హోరన్న మోత!

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణీకులు తమ సొంతూళ్లకు ప్రయాణం అవుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ఆర్టీసీ సిటీజోన్ పరిధిలో శు క్రవారం 406 బస్సులు వెళ్లగా.. శనివారం 164 రిజర్వేషన్ బస్సులు, 1,243 ఇతర బస్సులు నగరం నుంచి బయలుదేరాయి. వీటి ద్వారా (కేవలం ఆర్టీసీ బస్సుల) దాదాపు లక్ష మందికి పైగా ప్రయాణీకులు తమ గమ్యస్థానాలకు చేరినట్టుగా ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ ప్రాంతాల రైల్వే స్టేషన్ల నుంచి లక్షలాది మంది తమ ఊర్లకు బయలు దేరారు. ఇక ప్రైవేటు ట్రావెల్స్ వాహనాల ద్వారా వేలాది మంది నగరవాసులు సొంతూళ్లకు వెళ్లడానికి క్యూ కట్టారు. ప్రైవేట్ ట్రావెల్స్‌లో ఛార్జీలు భారీగ ఉన్నా.. రద్దీలో అసౌకర్యంగా వెళ్లడం ఎందుకని, అదనపు ఛార్జీలను సైతం ప్రయాణీకులు పట్టించుకోవడం లేదు. హైదరాబాద్ మహానగరం నుంచి సంక్రాంతి పండుగకు ప్రతి ఏడాది ప్రజలు లక్షలాదిగా తరలిపోతుంటారు. అయితే, గతేడాది కంటే ఈ ఏడాది సొంతూళ్లకు వెళ్లే వారి సంఖ్య మరింత పెరుగుతున్నట్టుగా ఆర్టీసీ భావిస్తున్నది. జేబీఎస్, ఎంజీబీఎస్ ప్రధాన బస్టాండ్‌లతో పాటు సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్లలో ప్రయాణీకుల రద్దీ విపరీతంగా ఉంది. టికెట్ కౌంటర్ల వద్ద టికెట్లకోసం భారీగా క్యూకట్టారు. రైల్వే శాఖకు కూడా ఇప్పటికే ప్రత్యేక రైళ్లను ప్రకటించి, నడుపుతున్నది. విజయవాడ, కర్నూలు, మహబూబ్ నగర్, కరీంనగర్, నిజామాబాద్, కర్నూలు, కాకినాడ, రాజమండ్రి, విశాఖపట్నం, వరంగల్, ఖమ్మం, భద్రాచలం తదితర ప్రాంతాలకు ప్రజలు వెళ్లేందుకు అవసరమైతే మరిన్ని బస్సులను కేటాయించేందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉన్నట్టుగా అధికారులు చెబుతున్నారు.

**మెట్రోల్లో కిటకిట:** విద్యాసంస్థలకు శనివారం నుంచి సంక్రాంతి సెలవులు రావడం, ఉద్యోగులకు వారాంతం కలిసి రావడంతో హైదరాబాద్‌లోని తెలుగు రాష్ట్రాల ప్రజలు పల్లెకు పయనమయ్యారు. నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఉప్పల్, ఎల్బీనగర్‌కు వెళ్లే వారు మెట్రోలను ఆశ్రయించారు. దీంతో మెట్రో రైళ్లు శనివారం ప్రయాణికులతో కిటకిట లాడాయి. ప్రధానంగా ఎంజీబీఎస్, ఎల్బీనగర్, సికింద్రాబాద్ మెట్రో స్టేషన్లకు ఎక్కువ మంది ప్రయాణించారు. ఉప్పల్, సికింద్రాబాద్, అమీర్‌పేట్, జేబీఎస్, ఎంజీబీఎస్, మియాపూర్, కూకట్‌పల్లి, ఎల్బీనగర్ మెట్రో స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ నెల కొంది. హైదరాబాద్ మెట్రోల్లో గతేడాది ఒకే రో జు అత్యధికంగా 5.65లక్షల మంది ప్రయాణించారు.దప్రస్తుతం ప్రతీ రోజు మెట్రోల్లో దాదాపు 5లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. శుక్రవారం మాత్రం 5.45లక్షల మంది ప్రయాణిం చినట్లు తెలుస్తోంది. శనివారం అంతకుమించి ప్రయాణించి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆదివారం, సోమవారం రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

### టోల్‌ప్లాజాల వద్ద భారీగా ట్రాఫిక్

**నల్లగొండ,:** హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65)పై శనివారం భారీగా ట్రాఫిక్ నెలకొంది. హైదరాబాద్ నుంచి ఆంధ్రావాసులు స్వగ్రామాలకు పయణమవడంతో విజయవాడ వైపు వాహనాలు వరుసకట్టాయి. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి, నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్ కాస్త నెమ్మదించింది. ఫాస్టాగ్ ఉన్నా ఒక్కసారిగా వేల సంఖ్యలో వాహనాలు రావడంతో, వాటిని పంపేందుకు సమయం పట్టింది. విజయవాడ వైపు నిత్యం 30 నుంచి 40 వేల వాహనాలు వెళ్తుండగా శనివారం 80 వేలకుపైగా వెళ్లాయి. నార్కెట్‌పల్లి- అద్దంకి రహదారిపై మాడుగులపల్లి టోల్‌గేట్ వద్ద ఆంధ్రావైపు వెళ్లే వాహనాల కోసం రెండు టోల్‌బూత్‌లు అదనంగా తెరిచారు. చౌటుప్పల్‌లో హైవే ఇరువైపులా డ్రైనేజీ పనులు జరుగుతుండడంతో సర్వీస్ రోడ్లపైకి వాహనాలు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో రద్దీ నెలకొంది. రాచకొండ కమిషనరేట్ రోడ్డు భద్రతా డీసీపీ మల్లారెడ్డి, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ ట్రాఫిక్ రద్దీ పరిశీలించారు.



# ఫిబ్రవరి 20-28 మధ్య భూభారతి అమలు

(మొదటి పేజీ తరువాయి)

భూమి లేని రైతు కుటుంబాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు.

**అర్హులందరికీ ఇండ్లు:** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని పొంగులేటి తెలిపారు. నియోజ వర్గానికి 3,500 చొప్పున 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని చెప్పారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 1.15 కోట్ల దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 80.60 లక్షల మంది పథకానికి అర్హులుగా నిర్ధారించామని వెల్లడించారు. ఇప్పటి వరకు 72 లక్షల మందిని యాప్ ద్వారా సర్వే చేశామ ని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో అదనంగా ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. తన నియోజవకవర్గమైన పాలేరు పరిధిలోని కూసుమంచిలో మాడల్ ఇందిరమ్మ హౌస్ నిర్మాణం పూర్తయ్యిందని చెప్పారు.

### జర్నలిస్టుల సమస్యలపై త్వరలో భేటీ

జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, ఇతర సమస్యల గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా మంత్రి సమాధానం చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అతి త్వరలోనే యూనియన్ నేతలు, ప్రెస్ అకాడమీ పెద్దలతో సమావేశం నిర్వహిస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల ఇండ్ల సమస్యలు, హెల్త్‌కార్డులు, అక్రిడిటేషన్ సమస్యలపై చర్చించి, సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో తాను దానిపై బహిరంగంగా మాట్లాడలేనని స్పష్టంచేశారు.

### ఎన్ని లక్షల కార్డులైనా ఇస్తాం..

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు లు మంజూరు చేస్తామని శ్రీనివాస్‌రెడ్డి స్పష్టంచేశారు. దీనికి కూడా జనవరి 26 నుంచి శ్రీకారం చుడుతున్నట్టు చెప్పారు. గత ప్రభుత్వం కేవలం ఎన్నికలు జరిగినప్పుడే కొన్ని రేషన్ కార్డు లు ఇచ్చి చేతులు దులుపుకొన్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అర్హులందరికీ కార్డులు ఇస్తుందన్నారు. ఎన్ని లక్షల రేషన్ కార్డులైనా ఇచ్చేందుకు ప్రభు త్వం ముందుకుపోతుందన్నారు. ఈ నెల 15 లోగా అన్ని జిల్లాల్లో ఇంచార్జి మంత్రులు, అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. మహిళలకు తులం బంగారం వంటి ఇతర హామీల సంగతేమిటని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. ఆర్థిక పరిస్థితి మెరుగవ్వగానే అమలుచేస్తామని తెలిపారు.

### గ్రామాల్లో రెవె న్యూ వ్యవస్థను ఏర్పాటు

ప్రభుత్వం అడుగులు వేస్తుందని చెప్పా రు. గత ప్రభుత్వం 59 జీవో ద్వారా గులాబీ నాయకులు కాజేసిన భూములను తిరిగి తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. బీఆర్ఎస్ నాయకుల బండారాన్ని బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేస్తామని మంత్రి తెలిపారు. పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వస్తున్నాయని, ఈ విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉందని చెప్పా రు. ఖమ్మం జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖలో జరుగుతున్న అవినీతిపై తప్పకుండా చర్యలు ఉంటాయని స్పష్టంచేశఋరు.

# ఆర్ఆర్ఆర్ దక్షిణం నిర్మాణానికి కేంద్రం ఓకే!

(మొదటి పేజీ తరువాయి)

'సమగ్ర ప్రాజెక్టు నివేదిక' (డీపీఆర్)ను రూపొందించేందుకు కన్సల్టెన్సీల ఎంపిక కోసం గతేడాది నవంబర్ 25న రాష్ట్ర ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. డిసెంబర్ 16 వరకు గడవు విధించి, 17న టెండర్ బిడ్‌లను తెరుస్తామని ప్రకటించింది. వివిధ కారణాలతో చివరితేదీ వరకు ఒక్క టెండరూ రాలేదు. దీంతో ప్రభుత్వం మళ్లీ టెండర్లను పిలిచి జనవరి 20 వరకు గడువునిచ్చింది. కానీ, ఈలోపే మళ్లీ ఆ టెండర్లను కూడా రద్దు చేసి.. టెండర్ల నోటిఫికేషన్‌లో పలు మార్పులు చేర్పులు చేసింది. ఫిబ్రవరి 9వ తేదీవరకు టెండర్లను వేసేందుకు అవకాశం కల్పించింది. 10న బిడ్‌లను తెరవనున్నారు. ఆర్ఆర్ఆర్ దక్షిణభాగాన్ని నిర్మించేందుకు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలోనే.. డీపీఆర్ కోసం ఆహ్వానించిన టెండర్లను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడంతో పాటు, అందులో పలు మార్పులను చేసి కొత్త నోటిఫికేషన్ జారీ చేసినట్టు తాజాగా తెలిసింది. ఈ తాజా టెండర్‌ను ఈసారి రాష్ట్ర పరిధిలోని 'ఈ-ప్రొక్యూర్ మెంట్' సైట్‌లో కాకుండా 'గవర్నమెంట్ ఈ-మార్కెట్ ప్లేస్- సెంట్రల్ పబ్లిక్ పోర్టల్'లో అప్‌లోడ్ చేయటం విశేషం. కాగా గతంలో ఈ రహదారి మంజూరైనప్పుడు ప్రాథమికంగా ఖరారైన అలైన్‌మెంట్ ప్రకారం చౌటుప్పల్-ఆమనగల్- సంగారెడ్డి వరకు 189 కి.మీ.ల రోడ్డు ఉండగా.. ప్రస్తుతం దూరం 11 కి.మీ.లు పెరిగింది. తాజాగా ఆహ్వానించిన టెండరు నోటీసులో 200 కి.మీ.ల రహదారికి డీపీఆర్ ఇవ్వాలని పేర్కొన్నారు. మార్గమధ్యంలో వెహి కల్ అండర్ పాస్‌లు, రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, క్రాసింగ్ జంక్షన్‌లను ఎన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది? రహదారి వెళ్లే మార్గంలో గ్రామాలు, ఆవాసాలున్నాయా? చెరువులు, కుంటలు ఎన్ని ఉన్నాయి? సాగు చేసుకుంటున్న భూములు.. అటవీభూములు ఎన్ని ఉన్నాయి? వంటి సమగ్ర వివరాలను సేకరిస్తారు. ప్రస్తుతం ఈ మార్గంలో తిరిగే వాహనాల లెక్క తేలితే.. రాబోయే 15-18 ఏళ్లలో వాటి వృద్ధి ఎలా ఉంటుంది, దాని ప్రకారం టోల్ ద్వారా ఎంత ఆదాయం వస్తుందనే దానిపైనా స్పష్టత వస్తుంది. దాని ప్రకారమే రహదారిని ఏ విధానంలో నిర్మించాలనేదానిపై ఒక అంచనా వస్తుంది.



# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం!

## అప్రమత్తంగా ఉండాలంటున్నా పోలీసులు




శేరిలింగంపల్లి, జనవరి 11(వాయిస్ టుడే): సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ పోలీసులు తెలిపారు . సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పోలీసులు పలు సూచనలు చేశారు.

### సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..

దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.

ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.

ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.

అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి.

నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి.

కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి.

రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి.

ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది.

సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు.

కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై డి100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలి.

## నేడు జర్నలిస్టులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు

### సద్వినియోగం చేసుకోవాలని కోరిన టీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు



కూకట్‌పల్లి, జనవరి 11(వాయిస్ టుడే) జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ఓ ప్రకటనలో తెలిపారు. బండారు అస్పత్రి ఆధ్వర్యంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుశ్రుత్ పర్యవేక్షణలో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ప్రస్తుత రోజుల్లో చాలామంది జర్నలిస్టు వృత్తిపరమైన ఒత్తిడిలకు లోనై గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత గుండె సంబంధిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా ఈసీజీ, 2డి ఈకో, ఆర్ బి సి లతోపాటు అవసరమైన ఇతర వైద్య పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. వివేకానంద నగర్ లోని బండారు ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. జర్నలిస్టులు దీనిని సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలను చేయించుకోవాలని కోరారు.

## కెపిహెచ్బి కల్చరల్, వెల్ఫేర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీజేఆర్ జ్ఞాపకార్థం ముగ్గుల పోటీలు

### పీజేర్ ముగ్గుల పోటీ కార్యక్రమం
### శేరి మమతా సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రంగవల్లుల ఏర్పాటు



కూకట్‌పల్లి, జనవరి 11(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మహిళల్లో నెలకొన్న సృజనాత్మకతను ముగ్గుల పోటీల్లో ప్రదర్శించేవారికి మహిళలు సంతోషంగా పాల్గొని వారి వారి ఆలోచనలు అనుగుణంగా వివిధ రకాల ముగ్గులు వేసి ప్రతిభను చాటుకోవాలని, అత్యంత అద్భుతంగా వేసిన అందులో ఒకటి నుంచి ఆరు వరకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు బహూకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేష్మ, లక్ష్మి, జోజమ్మ, మారుతి, తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంజీవరావు, రాజేష్ గౌడ్, ఫణింద్ర కుమార్, పిడికిటి గోపాల్ చౌదరి, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు పాల్గొన్నారు.




## ప్రభుత్వ భూములను కాపాడండి సారు...

జూబ్లీహిల్స్ 11 జనవరి (వాయిస్ టుడే ): రహేమాత్ నగర్ డివిజన్.. పిజెఆర్ గుడి వెనకాల ఇంద్రానగర్ ఫేస్ టు బస్తి లో ఉన్న ప్రభుత్వ భూమిలో గతంలో కలెక్టర్ విచ్చేసి ప్రభుత్వ భూములు పరిశీలించారు.. ప్రభుత్వ భూమిపై నిగా పెట్టాలని అధికారులకు కోరడం జరిగింది.... కానీ ఇప్పుడు కొందరు స్థానికులు ఆ యొక్క భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని స్థానికంగా ఉన్న ప్రజలు తెలిపారు కబ్జా చేసే వారిపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు..

## అమీన్పూర్ లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

అమీన్పూర్ : సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో కోటి రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. 8 లక్షల రూపాయల నిధులతో రెండు అంగన్వాడీ కేంద్రాలను రెనోవేట్ చేసిన కోకో కోల సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



## అత్తాపూర్ సూర్య భగవాన్ దేవాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ గ్రామం శ్రీ సూర్య భగవాన్ దేవాలయంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి.. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ పాల్గొని ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు మొదటి బహుమతి శ్రీమతి సాహితి పదివేల రూపాయల నగదు పొందారు . ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పాశం మధుసూదన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మంగళరం గోవర్ధన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, బోయ రమేష్, ప్రవీణ్ రెడ్డి, రవీందర్ గౌడ్ , లలిత , రమాదేవి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మర్డర్ కేసును చేదించిన మియాపూర్ మరియు ఎస్ఓటి పోలీసులు

### విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఏసిపి నరసింహారావు



శేరిలింగంపల్లి, జనవరి 11(వాయిస్ టుడే): మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని హఫీజ్ పేట్ రైల్వే స్టేషను సమీపంలో ఈ నెల 5 వ తేదీన జరిగిన మర్డర్ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. కేసుకు సంబంధించిన వివరాలను ఏసిపి నర్సింహారావు వెల్లడించారు. కేశవ్ బంగార్ (39) గ్రా. సారుక్ వాడి మహారాష్ట్రలో చెరుకు ఫ్యాక్టరీ లో లేబర్ గా పనిచేస్తున్నాడు. అయితే కేశవ్ తాను చేస్తున్న పని నచ్చకపోవడంతో 15 రోజుల కిందట నగరానికి వచ్చి హఫీజ్ పేట్ రైల్వే స్టేషన్ లో ఉంటూ లేబర్ పని చేసుకుంటున్నాడు. ఈ నెల 3 వ తేదీన ఒక లేబర్ అడ్డా వద్ద కర్ణాటకకు చెందిన సుమిత్, మద్దానికర్, నౌడ్గి లతో పరిచయం ఏర్పడింది. ఆరోజు వారికి ఎక్కడ పనిదొరక లేదు. కానీ ఆ వారంతా మద్యం తాగాలనుకున్నారు. అయితే ఎవరి దగ్గర డబ్బులు లేకపోవడంతో కేశవ్ ఫోన్ ను కుదవ పెట్టి ఆరోజు వారంతా మద్యం తాగారు. యదావిధిగా తెల్లారి కూడా పనులకు వెళ్లి తిరిగి రైల్వే స్టేషను వద్ద అందరూ కలుసుకున్నారు. ఈ క్రమంలో నా ఫోన్ తిరిగి ఇప్పించాలని కేశవ్ ఇద్దరు సుమిత్, మద్దానికర్ లను కొట్టాడు. దీంతో వారు నౌడిగి ను పిలిచారు. దీంతో ముగ్గురిని కొట్టాడు . దీంతో ఎలాగైనా కేశవ్ ను అంతమొందించాలనుకున్నారు. దీంతో పెద్ద ఇటుక రాయితో కేశవ్ ను తలపై కొట్టారు . దీంతో కేశవ్ అక్కడిక్కడే మృతి చెందినట్లు ఏసిపి పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి దుందుడుకు చర్యలు ఏ మాత్రం సమర్థనీయం కాదు

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంపై జరిగిన దాడిని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి దుందుడుకు చర్యలు ఏ మాత్రం సమర్థనీయం కాదని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ప్రతి పక్షాలకు చెందిన పార్టీ కార్యాలయాలపై దాడులకు దిగడం హేయనీయమన్నారు. శాంతిభద్రతలు సజావుగా ఉంటేనే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తరలి వస్తాయని, తద్వారా తెలంగాణ అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక, నిరంకుశ విధానాలు, చర్యలకు వెంటనే స్వస్తి పలకాల్సిందిగా ఎంపీ వద్దిరాజు రాజకీయ పక్షాలకు హితవు పలికారు.

### జలాశయాల వద్ద తగు జాగ్రత్తలు, భద్రతా చర్యలు చేపట్టాలి

కొండపోచమ్మ జలాశయంలో 5గురు యువకులు ప్రమాదవశాత్తు మునిగి నిండు ప్రాణాలు కోల్పోవడం పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా జలాశయాల వద్ద తగు జాగ్రత్తలు, భద్రతా చర్యలు చేపట్టవలసిందిగా ప్రభుత్వానికి ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో సలహానిచ్చారు. ఇటువంటి అకాల మరణాలు చోటు చేసుకోకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈత నేర్పించేందుకు ప్రాధాన్యత నివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నీట మునిగి ప్రాణాలు కోల్పోయిన యువకుల తల్లిదండ్రులు, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## వడ్డే ఓబన్న పోరాటం మరువలేనిది

### నీలం మధు ముదిరాజ్..
### ఘనంగా వడ్డే ఓబన్న జయంతి..
### ఓబన్న చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించిన నీలం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వడ్డే ఓబన్న సేవలు మరువలేనివని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. వడ్డే ఓబన్న 218 వ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్ లోని నీలం మధు క్యాంపు కార్యాలయంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బాల్య మిత్రుడిగా ముఖ్య అనుచరుడిగా, సేనాధిపతిగా చిన్న, సన్నకారు రైతులను వేధిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబావుట ఎగురవేసిన మహనీయుడు వడ్డే ఓబన్న అన్నారు.నేటి తరం ఆ మహానియుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంజలి దస్తగిరి,బీరాంగూడ కృష్ణ,వలేపు వెంకటేశ్, పిట్ల లక్ష్మణ్, రాజ్ కుమార్,శ్రీను, అభిరామ్,ఈశ్వర్, గోపాల్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## వండర్ కిడ్‌ను అభినందించిన మాదిరి ప్రిథ్వీరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : వండర్ కిడ్ రాళ్లపల్లి అరవిందను, ఆ చిన్నారి తల్లిదండ్రులను బీఆర్ఎస్ యువనాయకుడు, ఎండీఆర్ ఫౌండేషన్ కో%-%ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ అభినందించారు. నాలుగేళ్ల వయసున్న ఈ చిన్నారి తన ప్రతిభతో రికార్డులు సృష్టిస్తోంది. పటాన్ చెరు పట్టణం నందన్ ప్రైడ్ కాలనీకి చెందిన ఈ చిన్నారి అత్యంత వేగంగా ఒక్క నిమిషంలో 200 హులా హూప్ స్పిన్స్ (నడుము చుట్టూ రింగ్ ను తిప్పడం) పూర్తి చేసింది. వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అనే సంస్థ

ఈ చిన్నారి ప్రతిభను గుర్తించి ఇటీవల అవార్డు అందించింది. ఈ విషయం తెలుసుకున్న మాదిరి ప్రిథ్వీరాజ్ తన కార్యాలయానికి చిన్నారిని, ఆమె తల్లిదండ్రులను ఆహ్వానించారు. వారిని అభినందించి, శాలువాలతో సత్కరించారు. అరవింద భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన ఎస్సీ వర్గీకరణ సంఘీభావ సదస్సుకు తరలి వెళ్లిన భేల్ ఎస్సీ అసోసియేషన్ సభ్యులు

శేరిలింగంపల్లి, జనవరి 11 (వాయిస్ టుడే):ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభకు బీహెచ్ఈఎల్ పరిశ్రమ ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ ఆధ్వర్యంలో మేధావుల సంఘీభావ సభకు మాదిగ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావం లో హాజరయ్యారు. మందకృష్ణ మాదిగ తోపాటు ప్రొఫెసర్ కాసిం అధ్యక్షతన జరిగిన ఈ సభలు పరగోపాల్ జయప్రకాష్ నారాయణ నందిని సిద్ధారెడ్డి కోదండరాం నాగేశ్వరరావు తోపాటు పలువురు మేధావులు సభలు హాజరై సంఘీభావం తెలిపారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 12 జనవరి 2025



## గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం

జూబ్లీహిల్స్.. జనవరి 11 (వాయిస్ టుడే): బోరబండ డివిజన్ భారత్ నగర్ కామ్యూనిటీ హాల్ లో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు బోరబండ కార్పొరేటర్ బాబా ఫాసిఉద్దీన్ ఆధ్వరంలో నిర్వహించారు...ప్రధానంగా గంజాయి వినియోగం,రవాణాకు పాల్పడితే తీవ్రమైన శిక్షలు అనుభవించాల్సి ఉంటుందని చెప్పారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వల్ల వ్యక్తిగతంగా తమకు,సమాజానికి కలిగే నష్టాలను గుర్తించాలని, వాటిని సంపూర్ణంగా నిర్మూలించేందుకు కృషి చేయాలని బోరబండ ఇన్స్పెక్టర్ వీర శేఖర్ సూచించారు.గంజాయి,డ్రగ్స్ వినియోగం,రవాణాపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.గంజాయి డ్రగ్స్ తీసుకునే వాళ్ళు జీవితాలు పాడు చేసుకోకూడదని తెలిప్యారు... ఈ కార్యక్రంలో జిహెచ్ఎంసి డి పి ఓ వెంకట కృష్ణ.. బోరబండ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ భోపాల్ గౌడ్..మస్జీద్ మౌలావిలు.. పంతులు.. పాస్టర్లు పాల్గొని డ్రగ్స్ గంజాయి చెడు అలవాటు అని తెలిపారు.



## నాలా కుంగిన ఘటనకు బాద్యుడైన గోషామహల్ సర్కిల్ -14, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

గోషామహల్ : జనవరి11 ( వాయిస్ టుడే ) చాక్నవాడిలో నాలా కుంగిన ఘటనకు గోషామహల్ సర్కిల్ =14 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ పూర్తి బాధ్యత వహించాలని గోషామహల్ బిఆర్ఎస్ నేత ఎం ఆనంద్ కుమార్ గౌడ్ డిమాండ్ చేసారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే నాలా కుంగిందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఆయన బి ఆర్ ఎస్ నేతలతో కలిసి చాక్నవాడి నాలాను సందర్శించి స్థానికులతో కలిసి ధర్నా చేసారు. ఈ సందర్బంగా ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నాలా కుంగిన ఘటనకు బాద్యుడైన గోషామహల్ సర్కిల్ =14,డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గతంలో కూడా చాక్నవాడి నాలా రెండు సార్లు కుంగి పోయిందని ఆయన గుర్తు చేసారు. నాలా పనులు కొనసాగుతున్న ప్రాంతం పక్కనే తాజాగా మరోసారి నాలా కుంగిన ఘటన స్థానికులను భయబ్రాంతులకు గురి చేస్తుందన్నారు. డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ నాలా పనులు పర్యవేక్షించకుండా నిర్లక్ష్యం చేసారని ఆరోపించారు. కార్యాలయం నుండి కదలకుండా, నాలా పనులు పట్టించుకోకుండా ఇష్టరాజ్యగ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నాలా కుంగిన ఘటనలో ప్రాణాపాయం జరిగి ఉంటే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. జిహెచ్ఎంసీ కమిషనర్ వెంటనే సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించాలని కోరారు. తరచుగా నాలా కుంగి పోతున్న నేపథ్యంలో చాక్నవాడి నాలాను శాశ్వత ప్రాతిపదికన పూర్తి స్థాయిలో పునర్మించేలా చర్యలు తీసుకోవాలని ఆనంద్ కుమార్ గౌడ్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రియా గుప్తా, ఆవుల వినోద్ యాదవ్, విజయ్ ముదిరాజ్, మహేష్ గౌడ్, రాము, శంకర్, నరేష్ గౌడ్ పాల్గొన్నారు.



## శ్రీ స్వయంభూ సంజీవని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ గణేష్ నగర్ లోని శ్రీ స్వయంభూ సంజీవని ఆంజనేయస్వామి దేవాలయం 19వ వార్షికోత్సవాలు గత రెండు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం 19వ సుదర్శన యాగం ఘనంగా నిర్వహించారు. సుదర్శన యాగంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వయంభూ సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్లో బ్యాడ్మింటన్ పోటీలను కార్పొరేటర్ ఉప్పల్ కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర ఓపెన్ మినీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2025 పోటీలను ఉప్పల్ విజయపురి కాలనీలోని గోవర్ధన్ బ్యాడ్మింటన్ స్టేడియంలో శనివారం చేపట్టిన పోటీలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి గారు విచ్చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంద మురళి కృష్ణారెడ్డి,స్వాతి,బంటి,బచ రాము, ఈగ శేఖర్ ముదిరాజ్,శివ.వంశి గౌడ్,పాల్గొన్నారు.

# క్రీడలను ప్రోత్సహించడం మన భాధ్యత

### - క్రికెట్ పొటీల్లో డిసిపి శ్రీనివాస్



కరీంనగర్, జనవరి11(వాయిస్ టుడే)క్రీడలను ప్రోత్సహించడం మన భాధ్యతగా గుర్తించాలని, ఈ క్రీడల వల్ల వారిలో దాగి ఉన్న నైపుణ్యం వెలికి తీయవచ్చని కరీంనగర్ డిసిపి శ్రీనివాస్ అన్నారు.శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎ స్ఆర్ఆర్ కళాశాల మైదానంలో మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పటేల్ క్రికెట్ లీగ్ -2పోటీల 2వ రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పురమల్ల శ్రీనివాస్, GMA స్థానిక ప్రతినిధి జక్కుల ప్రకాష్ పటేల్ రాయచుర్ కర్ణాటక నుండి వచ్చిన టీం కు భోజనం మరియు వసతి ఏర్పాటు చేసారు ,వాయిస్ టుడే స్టేట్ బ్యూరో దాదె వెంకట్ పటేల్, కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రాచమల్ల సుగుణాకర్ పటేల్, వేల్పుల శ్రీనివాస్ పటేల్, సూదుల వెంకటరమణ పటేల్,కామినేని మధుసూదన్ పటేల్,సాయిచరణ్ పటేల్, గాజుల శ్రీనివాస్ పటేల్, అనుదీప్ పటేల్, మహేందర్ పటేల్, , పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వాయిస్ టుడే క్యాలెండరును కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆవిష్కరణ

కరీంనగర్ బీ జనవరి 11(వాయిస్ టుడే): రాష్ట్రంలోని ప్రింట్ మీడియాలో ప్రముఖ దినపత్రిక వాయిస్ టుడే ఎండి కొత్త లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండరును కరీంనగర్ లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ప్రజాదరణ పొందుతున్న హైదరాబాద్,కరీంనగర్ ఎడిషన్ ల ద్వారా వెలువడుతున్న దినపత్రిక వాయిస్ టుడే యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అనునిత్యం ప్రభుత్వనికి ప్రజలకు మద్య వారధిగా ఉంటూ ఎప్పటికి అప్పుడు సంచలన విశ్లేషణ వార్తలను సరికొత్త శీర్షికలను అందిస్తున్న మీడియాకు సహాయకరాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో వాయిస్ టుడే స్టేట్ బ్యూరో దాదె వెంకట్, మల్లేష్ పాల్గొన్నారు



## స్వాతంత్ర పోరాటంలో వడ్డే ఓబన్న వీరోచిత పోరాటం కోసం భావితరాలకు చాటి చెప్పాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- స్వాతంత్ర పోరాటంలో వడ్డే ఓబన్న వీరోచిత పోరాటం భావితరాలకు చాటి చెప్పాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 218 వ జయంతి వేడుకలలో పాల్గొని వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓబన్న 1840 సంవత్సరంలో ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టిన భూమి శిస్తు విధానం వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని లేవదీశారు. ఈ ఉద్యమానికి ఓబన్న చిన్న , సన్నకారు,మధ్యతరగతి రైతులను సంచార జాతుల వారితో సుమారు పదివేల మందిని కూడగట్టి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పేద రైతుల పక్షాన నిలబడి విరోచిత పోరాటం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ జడ్పీ సీఈఓ శోభారాణి ,ఆర్ డి ఓ లు, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా అధికారులు బి.సి కుల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో నిన్న శుక్రవారం రాత్రి నిర్వహించిన హరిహర సుత అయ్యప్ప స్వామి మహా పడిపూజలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య " సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వామి విగ్రహానికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి మహా పడిపై ఉన్న జ్యోతిలను వెలిగించి ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

## సంక్రాంతి పంటల రైతన్నల పండుగ

### షేక్ అబ్దుల్ బాసిత్

ఖమ్మం , జనవరి 11 ( వాయిస్ టుడే ): సంక్రాంతి పంటల పండుగ అని, ఇది కులమతాలకు అతీతంగా రైతన్నలకు సంఘిభావం తెలుపుతూ అందరు జరుపుకోవలసిన పండుగ అని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. ఈ రోజు కొత్తగూడెం మునిసిపాలిటీ లోని 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పండించిన పంట దిగుబడి ఇంటికి తెచ్చుకుని కొత్త ఆశలు, ఆశయాలతో నూతన జీవితానికి నాంది పలుకుతూ రైతన్నలు జరుపుకునే పండుగ సంక్రాంతి అని ఇది కులమతాలకు అతీతంగా అందరూ జరుపుకొన వలసిన పండుగ అని అన్నారు. మనందరికీ అన్నం పెట్టే రైతన్నను మనమందరం గౌరవించాలని, ప్రతి విషయం లోనూ వారికి పెద్ద పీట వేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతుల మీద చేసిన ప్రసంగాలు, ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, ఉపాధ్యాయులు సరస్వతి, శిరీషా, లక్ష్మీ ప్రసన్న, సల్మా , అనితా, నుసరత్, ఖాజా, విజయలక్ష్మీ, నీలా , లతీఫా తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు ప్రజలకు పారదర్శకంగా అందేలా ప్రభుత్వ అధికారులు కృషి చేయాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల పథకాలను,రేషన్ కార్డు వంటి పథకాలు పారదర్శకంగా సమర్ధవంతంగా అమలు చేసేందుకు జాబితా తయారు చేసి ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డు వంటి సంక్షేమ పథకాల పై రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి అమలుపై సంబధిత అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డు వంటి ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడానికి అవసరమైన జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్న



రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ 15 వ తేదీ నుంచి ధ్రువీకరణ ప్రక్రియ ప్రారంభించి,16వ నుండి 20వ తేదీ వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. 21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి, పథకాల మీద సాటింపు వేయాలన్నారు. తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.కంప్యూటర్ ఆపరేటర్ శిక్షణ ఇచ్చి డేటాను సక్రమంగా సమీక్షించి, సరైన పద్ధతిలోసర్వే ను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ శోభారాణి,భువనగిరి, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎంపీడీవోలు, తాసిల్దారులు వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ ,జిల్లా పంచాయతీ అధికారి సునంద ఏడీఏ ,ఆర్.ఐ లు,మండల వ్యవసాయ శాఖ అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గృహ సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం , జనవరి -11 ( వాయిస్ టుడే) జనవరి 26 నుంచి పేద ప్రజల కోసం నూతనంగా నాలుగు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగులో నిర్మించిన 80 ఇళ్ల గృహ సముదాయాన్ని ప్రారంభించి, ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అప్పగించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి కానుకగా పేదలకు 80 డబుల్ బెడ్ రూం ఇండ్లు అందిస్తున్నామని అన్నారు. సంవత్సరం క్రితం ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని, గత 10 సంవత్సరాల సమయంలో జరిగిన అవకతవకలను సరి చేసేందుకు సంవత్సర సమయం పట్టిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు మన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇందిరమ్మ ఇల్లు అని, రాబోయే రోజులలో వేల సంఖ్యలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు.

గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చడంలో గత పాలకులు నిర్లక్ష్యం వహించారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కలెక్టర్ల సమావేశంలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రైతుకూలీలకు ఆర్థిక సహాయం వంటి పథకాలపై చర్చించామని, అర్హులకు జనవరి 26 నుంచి ఈ పథకాలు అమలు అవుతాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు అందుతాయని, వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరానికి 12 వేల రైతు భరోసా అందిస్తామని, భూమిలేని నిరు పేద కుటుంబాలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడతలుగా అందిస్తామని అన్నారు.

జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, మొదటి విడతలో ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ కు 3500 ఇండ్లు అందిస్తున్నామని, లబ్ధిదారుల సర్వే 90 శాతం పూర్తయిందని, గ్రామ కమిటీలు, గ్రామ సభలు పెట్టి అందరి సమక్షంలో అర్హులను ఎంపిక చేసి వారికి ఇండ్లు ఇస్తామని అన్నారు. రాబోయే రోజులలో రోడ్డు, పార్క్ నిర్మాణ పనులు ప్రారంభమవు తాయని, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇండ్ల కోసం చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు నేడు శుభ దినమని అన్నారు. భూమి లేని నిరుపేదలకు సంక్రాంతి లోపు ఇండ్లు ఇవ్వాలనే లక్ష్యంతో గత నాలుగు నెలలుగా మంత్రి తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల నేడు ఇండ్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇప్పుడున్న ఇండ్లకు రోడ్డు కోసం కూడా మంత్రి రెండు కోట్లు మంజూరు చేశారని, అదే విధంగా ప్రజల కోరిక మేరకు జనవరి 20 లోపు ఇక్కడ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజల అవసర పనులను మంత్రి వెంటపడి అధికారులతో చేయిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

మెప్మా ద్వారా మహిళలకు స్వయం ఉపాధి యూనిట్లు కూడా త్వరలో మంజూరు అవుతాయని అన్నారు. కుల, మతాలకు అతీతంగా పేదలకు ఇండ్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, కాలనీలో నివసిస్తున్న ప్రజల కోసం డంపింగ్ యార్డ్ నుంచి ఇక్కడి వరకు 2 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లు చివరి దశకు చేరాయని, వచ్చేవారం పనులు ప్రారంభమవుతాయని అన్నారు. కాలనీ మధ్యలో అందుబాటులో ఉన్న ఎకరం స్థలంలో 50 లక్షలతో పిల్లల కోసం ప్రత్యేక పార్క్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, , సంబంధిత అధికారులు, 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ కుమార్, 59వ డివిజన్ కార్పొరేటర్ పట్టపోతుల లలిత రాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అరవింద పబ్లిక్ స్కూల్‌లో రంగవల్లుల పోటీలు



వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 11: వరంగల్ తూర్పు 42 వ డివిజన్ రంగశాయిపేటలోని అరవింద పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి పర్వాదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం నాడు రంగవల్లుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల రంగులతో ముగ్గులను వేసి పాఠశాల ఆవరణాన్ని శోభాయమానం చేశారు. పండుగల విశిష్టతను తెలిపే సందేశాత్మకమైన రంగవల్లులే కాకుండా రకరకాల చుక్కల ముగ్గులు, రథం ముగ్గులు వివిధ రకాల డిజైన్లతో కూడిన ముగ్గులను వేశారు. ఉత్తమ ముగ్గులను వేసిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు ప్రధానం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు పండుగ విశిష్టతను తెలుసుకునేలా ఇలాంటి చక్కని రంగవల్లులను వేసి తమ సృజనాత్మకతను చాటుకోవడం అభినందనీయం అన్నారు. ప్రతిఏటా ఇదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు కె అశ్విని, ఏ నర్మద, దివ్యశ్రీ, యాస్మిన్, స్వప్న, రజిత, ఆఫ్రిన్, సిమ్రాన్, సుస్మిత, స్పందన, సిబ్బంది పాల్గొన్నారు.



# క్రీడలలో గెలుపు ఓటమి సహజం: జంగా

### ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు

### పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన జంగా

హనుమకొండ, వాయిస్ టుడే: క్రీడలలో గెలుపు ఓటమి సహజం అని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి తెలియజేశారు. గీసుకొండ మండలం స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలు ఎంతో రసవత్తరంగా ముగిసాయి. ముఖ్యంగా పురుషుల విభాగం ఫైనల్ లో వరంగల్ మరియు రంగారెడ్డి జట్లు హోరాహోరి తలపడి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచ్చాయి. మొదటి బహుమతిగా వరంగల్ పురుషులు గెలుపొందగా, రంగారెడ్డి పురుషులు రెండవ బహుమతిగా గెలుపొందారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఖో ఖో చరిత్రలో తొలిసారి సొంత మ్యాట్ల మీద నిర్వహిస్తున్నందుకు చాలా ప్రత్యేకత ఉందని అన్నారు. ఇటీవలే ఈ మ్యాట్ల కొరకు జంగా రాఘవరెడ్డి పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, సిరిసిల్ల రాజయ్య హాజరుగా కాగా వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డివైఎస్ఓ సత్యవాణి, వరంగల్ డిస్ట్రిక్ట్ కోకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, టోర్నమెంట్ చైర్మన్ అల్లం బాల కిషోర్ రెడ్డి, స్వప్న, టోర్నమెంట్ కన్వీనర్ వీరగోని రాజ్ కుమార్, మాజీ ఎంపీపీ భీమ గాని సౌజన్య, మాజీ జెడ్పిటిసి పోలీస్ ధర్మ రావు, సిఐ ఆకునూరి మహేందర్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం

**జనవరి 26 నుంచి పేదోడు మెచ్చే నాలుగు హామీలు అమలు కాబోతున్నాయి**

**రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం , జనవరి 11 ( వాయిస్ టుడే ): పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం అర్బన్ మల్లెమడుగు గ్రామంలో శనివారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలు అందించారు. లబ్ధిదారుల కోరిక మేరకు వారి ప్లాట్లలోకి వెళ్లి పాలను పొంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతికి ముందే అర్హులైన పేదలకు ఇళ్ల పంపిణీ ప్రక్రియ మొదలైందని అన్నారు. అందులో భాగంగా ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి పట్టాలు అందించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం పూర్తి అయిందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు, గ్రామ పెద్దలు నిర్ణయం మేరకే అర్హులను గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాని వారు ఎవరో రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దని పేదలకు సూచించారు. మరో పదిహేను రోజుల్లో అంటే ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూసేందుకు ఇచ్చిన మాట ప్రకారం మరో నాలుగు హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. భూమి లేని రైతు కూలీలకు రెండు విడతలుగా ఏడాదికి రూ. 12వేలు ఇచ్చే కార్యక్రమం, భూమి ఉండి సాగు చేసుకునే ప్రతి రైతుకు ఎకరాకు ఏడాదికి రూ. 12 వేలు, అర్హులైన ప్రతి పేదవాడి కుటుంబానికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియతో పాటు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5లక్షలు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి న్యాయం చేకూరే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, 1వ, 59వ,60వ డివిజన్ల కార్పొరేటర్లు హుస్సేన్ , నిరంజన్, బట్టపోతుల లలితా రాణితో పాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో వైభవంగా కూడార్ై ఉత్సవము



ఖమ్మం జనవరి 11 ( వాయిస్ టుడే): ఖమ్మం బ్రాహ్మణ బజార్ లో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం లో కూడారై ఉత్సవము అత్యంతవైభవంగా జరిగినది. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తిరుప్పావై ప్రవచన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టు కొంటున్నాయి. శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల బదరీ నారాయణా చార్యుల వారిచే ప్రతి రోజు చెప్పబడుచున్న తిరుప్పావై దివ్య ప్రవచనాలు వినడానికి భక్తులు విశేష సంఖ్యలో వస్తున్నారు. ఈరోజు వారు కూడారై పాశురము గురించి చేసిన ప్రవచనము ప్రతి ఒక్కరి మనసును కదిలించి వేసినది. గోదా అమ్మవారు ఈ పాశురము ద్వార ఇచ్చిన సందేశము అందరు పాటించినచో లోకములో అశాంతి తొలగి పోయి శాంతి, సౌభ్రాత్రుత్వం వెల్లి విరుస్తుంది అని వారు చెప్పిన విధము అందరిని ఆకట్టుకొన్నది. ఇటువంటి మంచి ప్రవచన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ వారిని వచ్చిన భక్తులు ఎంతో కొనియాడారు. దేవస్థానం వారు భక్తుల కొరకు చక్కని ఏర్పాట్లు చేసినారు.



## మెట్రో హాస్పిటల్ ఆధ్వర్యంలో విజయవంతంగామెగా వైద్య శిబిరం



ఖమ్మం ,జనవరి 11 ( వాయిస్ టుడే ): ఖమ్మం జిల్లా, కొనిజర్ల మండలం, చిన్నగోపతి గ్రామం లో మెట్రో హాస్పిటల్ ఆధ్యర్యంలో ఉచిత వైద్య సేవ శిబిరం విజయవంతంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయికిరణ్ ఎండి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో చాలా జాగ్రత్తగా పాటించాల్సిన అవసరం ఉంది, మనం తినే ఆహారపు అలవాట్లను బట్టి షుగర్ బీపీ పెరుగుతున్నాయి. కాబట్టి చాలా జాగ్రత్తగా ఆరోగ్య వంతంగా అలవాట్లు మార్చుకోవాలని సూచించారు. మేనేజ్మెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ మెట్రో హాస్పిటల్ మీ అందరికీ అందుబాటులో ఉంటూ తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తున్నామని, గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు . ఈ వైద్య శిబిరంలో 150 నుండి 200 మందికి ఉచితంగా బిపి, షుగర్, థైరాయిడ్, తదితర టెస్టులు చేస్తూ వారికి ఉచితముగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ స్టాఫ్ పిఆర్ఓ లు అశోక్, నాగేశ్వరరావు, ల్యాబ్ టెక్నీషియన్ సుధాకర్, నరేష్ గణేష్ ప్రసాద్, ప్రీతీ, చిన్నగోపతి డాక్టర్ ముని, గ్రామ పెద్దలు కాటయ్య యేసు రత్నం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సాయి మెరిట్ హై స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### పతంగులు రంగవల్లులతో అలరించిన విద్యార్థులు



ముదిగొండ జనవరి 11 వాయిస్ టుడే: ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం సాయి మెరిట్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గుల పోటీలు విద్యార్థులకు పతంగి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలో అనంతరం జరిగిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో సాయి మెరిట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కందుల శంకరయ్య మాట్లాడుతూ సంక్రాంతి తెలుగు ప్రజలు జరుపుకునే అతిపెద్ద పండుగని సంక్రాంతి పండుగ విశిష్టత గురించి తెలిపారు. సాయి మెరిట్ స్కూల్లో చదువుకున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యా సంస్థలలో చిన్నారులకు సాంప్రదాయం సంస్కృతులతో పాటు దేశభక్తి కూడా పెంపొందించాలని కోరారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ఆవరణమంతా పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులనృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ వరంగల్ జిల్లా సిబ్బందితో సమావేశం

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 11: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో వరంగల్ ఐఎంఏ హాల్ నందు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ బి. రవీంద్ర నాయక్ హాజరైనారు సమావేశమును ఉద్దేశించి అయన ప్రోగ్రాం అధికారుల నుండి నివేదికలు తెలుసుకొని జిల్లాలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై, చేయవలసిన సేవలపై, ఉద్యోగుల పాత్ర పై, విశ్లేషణాత్మకంగా వివరించడం జరిగినది.

ముందుగా సామాజిక ఆరోగ్య అధికారుల పాత్ర వారు సమాజానికి, తోటి ఉద్యోగ బృందంతో సమన్వయముగా పనిచేయడంలో సంతృప్తికరంగా లేదని దానిని సరిదిద్దుకొని జాతీయ, రాష్ట్రీయ, ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ తన పరిధిలోని సిబ్బందిని ప్రోత్సహించి ,తగిన ఫలితాలు రాబట్టాలని వివరించినారు. వైద్య ఆరోగ్యశాఖలో మాతా శిశు సంరక్షణ ,సంక్రమిత వ్యాధులు అసంక్రమిత వ్యాధులు , ఇమునైజేషన్, లెప్రసీ ,టీబి ,మొదలగు కార్యక్రమాలలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు అందిస్తున్న సేవలకు అదనంగా సూపర్వైజర్ సిబ్బంది సమన్వయ పరుచుకోవడంలో విఫలమవుతున్నారని తెలిపినారు. వారు వారి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు ఉంటాయని వివరించినారు.

లెప్రసీ కార్యక్రమం గురించి సిబ్బంది అందిస్తున్న సేవలు గురించి మిగతా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా మాస్ మీడియా ద్వారా ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ మరియు బిహేవియరల్ కమ్యూనికేషన్ ద్వారా ప్రజలను ఆరోగ్య సమస్యలకు గురికాకుండా చేయడానికి జిల్లా ఉప మాస్ మీడియా అధికారి ద్వారా సిబ్బంది సమన్వయ పరచుకొని ప్రజలలో అవగాహన కల్పించాలని కోరినారు. జిల్లాలో ప్రజలు ఆర్థికపరంగా, ఆరోగ్యపరంగా, నష్టపోకుండా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తూ, ప్రజలలో మంచి సేవ చేస్తున్న సేవకులుగా గుర్తింపు పొందాలని తెలిపినారు .గతంలో కోవిడ్ 19 సమయములో మన సేవల విలువ తెలుసు, ఇప్పుడు అంతకంటే రెట్టింపు సేవలందించాలని కోరినారు. డాక్టర్ బి సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అందరము సమన్వయంతో పని చేస్తామని ,మీరిచ్చిన సూచనలను సిబ్బందికి వివరించి ఉన్నత ఫలితాలు రాబట్టి ఆరోగ్య జిల్లాగా మారుస్తామని తెలిపినారు. కార్యక్రమం అనంతరం వివిధ క్యాడర్ల సిబ్బంది డి హెచ్ నీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పద్మశ్రీ ,డాక్టర్ రవీందర్, డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్ వైద్యాధికారులు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నర్సింహారెడ్డి డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ జ్ఞాన సుందరి ,ఎస్ ఓ విజయలక్ష్మి ,డి పీ ఎంవోస్ ,సిబ్బంది పాల్గొన్నరు.



## PRTU తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుపియా చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 11: కామారెడ్డి పట్టణంలోని పి. ఆర్. టి. యు. తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ,ఈ కార్యక్రమంలో.జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్ రావు, ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మీ రాజం, రాష్ట్ర నాయకులు ప్రభాకర్, గిరి, సురేందర్, వెంకట్, ఎల్లా గౌడ్, సభావత్ కృష్ణ, బాలచంద్ర, సునీల్, శుభ రత్నం తదితరులు పాల్గొన్నారు.



## సీసీ కెమెరాలతో నిఘావ్యవస్థ పటిష్టం

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 11: సీసీ కెమెరాలతో నిఘావ్యవస్థ పటిష్టమవుతుందని ఏఎస్పీ చైతన్య రెడ్డి పేర్కొన్నారు. దోమకొండ పోలీస్ స్టేషన్లో శనివారం సీసీ కెమెరాల కంట్రోల్ రూం కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. గ్రామాల్లో, కాలనీలో ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ సంపత్ కుమార్, ఎస్సై సుబ్రహ్మణ్య చారి, గడి సీనియర్ మేనేజర్ బాబ్జి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 11: కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలం లో వాహనదారులు రోడ్డు భద్రతానియమాలు పాటించాలని, తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించొచ్చని ఏఎస్పీ చైతన్యరెడ్డి అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. వాహనదారులు బయటికి వెళ్లే సమయంలో కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. వాహనం నడిపే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడొద్దని, మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని సూచించారు. కార్యక్రమంలో భిక్కనూరు సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, ఏఎస్సై జగదీశ్, సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, అశోక్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మారెడ్డి వెంకట నర్సయ్యకు కన్నీటి వీడ్కోలు

### మేనమామ పాడెమోసిన మాజీ ఎంపీ నామ సోదరులు



ఖమ్మం, జనవరి11 ( వాయిస్ టుడే) : తమ మేనమామ మారెడ్డి వెంకట నరసయ్య అంతిమయాత్రలో పాడే మోసి, దహన సంస్కారాలలో పాల్గొని మాజీ ఎంపీ నామ సోదరులు తమ రక్త సంబంధానికి ఉన్న విలువను చాటుకున్నారు. ఖమ్మం నగరానికి చెందిన మారెడ్డి వెంకట నరసయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎంపీ, బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత నామ నాగేశ్వరరావు మాతృమూర్తికి స్వయనా సోదరుడైన వెంకట నరసయ్య మృతి చెందారన్న వార్త తెలుసుకొని ఖమ్మం నగరం లోని బ్యాంక్ కాలనీ నందు వారి స్వగృహంలో వెంకట నరసయ్య పార్థివదేహాన్ని మాజీ ఎంపీ నామ సోదరులు వారి కుటుంబ సభ్యులు సందర్శించి పూలమాలలు వేసి కన్నీటి వీడ్కోలు పలికారు. మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, ఆయన సతీమణి చిన్నమ్మ, వారి కుమారుడు భవ్యతేజ, కోడలు, నామ సోదరుడు నామ రామారావు వారి కుమారుడు సాయిరాం, సోదరులు సీతయ్య, కృష్ణయ్య, సోదరిమణులు ధనమ్మ వారి కుమారుడు శ్రీను, తులసమ్మ వారి కుటుంబ సభ్యులతో సహా విచ్చేసి వారి ఆత్మీయ బంధువుకు కడసారి వీడ్కోలు పలికారు. కాగా నామ, ఆయన సోదరులు వారి మేనమామతో వారికి ఉన్న అనుబంధాన్ని గత కాలపు జ్ఞాపకాలను గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. మారెడ్డి వెంకట నరసయ్య మృతి చెందారని తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన రాజకీయ, సామాజిక సంఘాల ప్రముఖులు, శ్రేయోభిలాషులు శనివారం ఉదయం వెంకట నరసయ్య గారి నివాసానికి చేరుకొని ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మారెడ్డి వెంకటనర్సయ్య ముగ్గురు కుమారులు... మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావు, వీరయ్య వారి తండ్రి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. నివాళులు అర్పించిన వారిలో ఎమ్మెల్సీ బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు,మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం నగర మేయర్ పూలుకొల్లు నీరజ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, బిఆర్ఎస్ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, డిసిసిబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, బిఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, చింతకాని మండల మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ మోతుకూరి సుధాకర్, మాజీ సర్పంచ్ మెంటెం రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, గోడ్డేటి మాధవరావు,టిడిపి జిల్లా సీనియర్ నాయకులు కేతినేని హరీష్, తిరుమలాయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, తన్నీరు రవి, బత్తుల శ్రీను, మోతుకూరి శ్రీను, సామినేని శేషగిరిరావు, యువజన నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేసిన ఏఎస్పీ

### డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దాలి ASP

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 11: బిక్కనూర్ మండల కేంద్రంలో శనివారం ఏఎస్పీ చైతన్య రెడ్డి సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి హెల్మెట్లను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సంపత్ కుమార్, ఎస్ఐలు ఆంజనేయులు, పుష్ప రాజ్, ప్రభాకర్ సర్కిల్ పరిధిలోని పోలీసులు ఉన్నారు. బిక్కనూర్ మండలాన్ని డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ASP చైతన్య రెడ్డి చెప్పారు. శనివారం కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని, మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు.

## కోరుట్లలో సామాజికవేత్త, ప్రాణదాత కటుకం గణేష్‌కు ఘన సన్మానం



కోరుట్ల.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 11: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త,రక్తదాన సంధానకర్త,ప్రాణదాత కటుకం గణేష్ కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన సందర్భంగా కోరుట్ల సరస్వతి శిశుమందిర్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అవార్డు గ్రహీత,ప్రాణదాత కటుకం గణేష్ కు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....కోరుట్ల ప్రాంతంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి,నేటికి 17 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ అభినందనీయుడని వారు పేర్కొన్నారు. ఒకప్పుడు రక్తం దొరకగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని,ఇప్పుడు గత 17 సంవత్సరాల నుండి సామాజికవేత్త,రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న కటుకం గణేష్ ధన్యజీవని వారు పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, న్యాయవాది బొడ్ల శ్రీనివాస్, హరిస్మరణరెడ్డి,డాక్టర్ వేముల రవి కిరణ్,నీలి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూపార్క్‌కు వైట్ టైగర్, లయన్స్ తీసుకువస్తాం

### దేవునూరు గుట్టల వైపు జూపార్క్ పంపించడమే లక్ష్యం

### కాకతీయ జూపార్క్‌లో నాలుగు జాతుల జంతువుల విడుదల

### రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



హనుమకొండ, వాయిస్ టుడే: రాబోయే రోజుల్లో వరంగల్ కాకతీయ జూపార్కు కు వైట్ టైగర్, లయన్స్ ను తీసుకువస్తామని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం హనుమకొండ హంటర్ రోడ్డులోని కాకతీయ జూ పార్కులో రెండు పులులు, రెండు బైసన్, హాఫ్, బార్కింగ్ డీర్లను రాష్ట్ర పర్యావరణ, అటవీ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి లతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ హంటర్ రోడ్డులోని వరంగల్ కాకతీయ జూ పార్కులో రెండు పులులు, రెండు బైసన్, హాఫ్ డీర్, బార్కింగ్ డీర్ లను విడుదల చేసుకున్నామన్నారు. జూ లోకి వచ్చిన జంతువులతో మనం మమేకమైతే అవి ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. టైగర్ బోన్ లో నుండి బయటకు రాగానే ఆనందం వేసిందని.. మన ఇంట్లోకి కొత్త వ్యక్తి వచ్చిన విధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వైట్ టైగర్, సింహాలను కూడా తీసుకొస్తామని సందర్శకుల సంఖ్యను పెంచుకుంటామని మంత్రి ఆశాభావం వ్యక్తంచేశారు.

హైదరాబాద్ తర్వాత పెద్ద జూపార్క్ వరంగల్ లోని కాకతీయ జూ పార్క్ అని, ఇప్పటివరకు మీడియం జూ పార్కుగా ఉండేదని పేర్కొన్నారు. ప్రథమ శ్రేణి జూపార్కు గా మార్చేందుకు కేంద్రం అనుమతి కోసం ప్రతిపాదనలను పంపించడం జరిగిందన్నారు. కేంద్రం నుండి అనుమతి లభిస్తుందని, హైదరాబాద్ కి మించి ఇక్కడ జూ పార్క్ అభివృద్ధి చేసుకుందామని మంత్రి అన్నారు. జూపార్కు లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల నిమిత్తం కోటి రూపాయల నిధులతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి కమిషనర్ కు ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. ఫారెస్ట్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. విలువైన వృక్షాలు ఉన్నాయని, జంతువులతో పాటు విలువైన వృక్ష సంపదను కాపాడుకోవాలన్నారు. వారం రోజులలో ప్రజా ప్రతినిధులు ఫారెస్ట్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూపార్క్ ను అభివృద్ధి చేసే విషయంలో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎవరైనా పెంచుకునే వారు ఉన్నట్లయితే వారికి ఇచ్చే విధంగా అడాప్షన్ బ్రోచర్ ను విడుదల చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో జూపార్కు ను మరింత పెద్దదిగా చేసేందుకు ఈ స్థలం సరిపోనట్లయితే బయటకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. ఈ విషయమై ఆలోచన చేసామని, దీనిపై కసరత్తు చేస్తున్నామని, సాధ్య అసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు. స్థలము అనుకాలంగా ఉంటే కేంద్రం సహకరించి నిధులను కేటాయించినట్లయితే సాధ్యపడుతుందన్నారు. పెద్ద జూపార్కు అంటే చాలా ఖర్చుతో కూడుకున్నదని, దానికి కేంద్రం అనుమతి కూడా కావాల్సి ఉంటుందన్నారు. ఇవన్నీ సాధ్యమైతే దేవునూరు గుట్టల వైపు పెద్ద ప్రదేశం ఉందన్నారు. అక్కడికి పంపేందుకు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కేంద్రం సహకరిస్తే నూరు శాతం అభివృద్ధి చేస్తామని, ఇప్పుడున్న జూపార్కును సందర్శకుల కోసం ఎటువంటి ఇబ్బందులు లేకుండా మరింత అభివృద్ధి చేస్తూ మౌలిక సదుపాయాలను కల్పిస్తూ ముందుకు వెళ్తున్నట్లు మంత్రి సురేఖ చెప్పారు. రాబోయే రోజుల్లో కాకతీయ జూపార్క్ ప్రత్యేకతను సంతరించుకునే విధంగా అన్ని విధాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని మంత్రి కొండా సురేఖ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీఎఫ్ఓలు లావణ్య, అనూజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

**మంత్రి కందులు దుర్గేష్..**

**క్రీడలు మానసిక వికాశానికి, శరీర దారుఢ్యానికి దోహదపడతాయి**

**పోలీస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన మంత్రి..**



నిడదవోలు, జనవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి): క్రీడలు మానసిక వికాసానికి శారీరక దారుఢ్యానికి ఎంతో దోహద పడతాయని, యువత క్రీడల పట్ల దృష్టిని సారించాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర హై స్కూల్ లో నిడదవోలు సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తిని యువత పెంపొందించు కోవాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని వాటిని సమానంగా స్వీకరించినప్పుడు భవిష్యత్తులో వారు అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకునే శక్తి సామర్థ్యాలు క్రీడా స్ఫూర్తితోనే పెరుగుతాయన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిడదవోలు నియోజకవర్గం లో పోలీస్ వారి ఆధ్వర్యంలో 14 బృందాలతో బ్యాడ్మింటన్ క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ క్రీడలైన వాలీబాల్, కబాడీ,బాల్ బ్యాడ్మింటన్ పై యువత ఆసక్తిని పెంచుకోవాలన్నారు. త్వరలో నిడదవోలు పట్టణంలో మినిస్టేడియం ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ మేరకు క్రీడామంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి తో సంప్రదించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఒక స్టేడియం ఉండాలన్న లక్ష్యంతో ముందుకెళు తుందని ఆ మేరకు క్రీడా పాలసీ విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి తెలిపారు. క్రీడాకారులందరూ క్రీడల పట్ల తమ ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శించి విజయ లక్ష్యాన్ని చేరుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు.

---



## పాలువూరిని పరామర్శించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

వాయిస్ టుడే నిర్మల్ జిల్లా ప్రతినిధి 11: వారి కుటుంబ సభ్యులను పరామర్శించరు వీరితోపాటు కృష్ణ ప్రసాద్ PACS చైర్మన్, గంగారెడ్డి ఆత్మ చైర్మన్ ముత్యం రెడ్డి, బండి లింగన్న, వినోద్ మాజీ సర్పంచ్, ప్రిమ్, వకీల్, రోహిత్, ప్రకాష్ రెడ్డి మాజీ సర్పంచ్, మహిపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ, ధర్మాజీ రాజేందర్ ఫ్. స్. సి.స్. చైర్మన్, అల్లోల గోవర్ధన్ రెడ్డి, లాకాకుల నరహరి కౌన్సిలర్, అనుముల భాస్కర్,తదితరులు ఉన్నారుపాలువూరిని పరామర్శించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించరు.

వీరితోపాటు కృష్ణ ప్రసాద్ PACS చైర్మన్, గంగారెడ్డి ఆత్మ చైర్మన్ ముత్యం రెడ్డి, బండి లింగన్న, వినోద్ మాజీ సర్పంచ్, ప్రిమ్, వకీల్, రోహిత్, ప్రకాష్ రెడ్డి మాజీ సర్పంచ్, మహిపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ, ధర్మాజీ రాజేందర్ ఫ్. స్. సి.స్. చైర్మన్, అల్లోల గోవర్ధన్ రెడ్డి, లాకాకుల నరహరి కౌన్సిలర్, అనుముల భాస్కర్,తదితరులు ఉన్నారు.



## గుడిసె రాజేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్

వాయిస్ టుడే నిర్మల్ జిల్లా ప్రతినిధి 11: నిర్మల్ జిల్లా వద్యాల్ గ్రామానికి చెందిన ఓ పత్రిక విలేఖరి గుడిసె రాజేంధర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు శ్రీమతి గుడిసెల భారతి గారు ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించారు ఈరోజు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ గారు వాళ్ల యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించడం వాళ్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది అన్నారు వాళ్ళ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు మనతో ఉన్న వ్యక్తి సడన్గా దూరమైతే బాధ చాలా ఉంటుందని అన్నారు వాళ్ల కుటుంబాని ధైర్యంగా ఉండాలని కోరారు పార్టీ తరపున ఎప్పుడు కూడా సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సాదిక్ జహీర్ హైమద్ వినోద్ కుమార్ సల్మాన్ ఖాన్ పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**ప్రగతిశీల మహిళా సంఘం.(పిఓడబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కే లక్ష్మి**




వాయిస్ టుడే. నిర్మల్ జిల్లా ప్రతినిధి 11: సంక్రాంతి పండగ సందర్భంగా పిఓడబ్ల్యూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శనివారంరోజున, కబాడీముగ్గుల, మ్యూజికల్ చైర్ పోటీలు క్రీడలు నిర్వహించడం జరిగింది. సంక్రాంతి పండగ సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రం రామ్ నగర్ లో, శనివారం,రోజున ప్రగతిశీల మహిళా సంఘం. (పి ఓ డబ్ల్యు )(టి యు సి ఐ)జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కబాడీ,ముగ్గులు మ్యూజికల్ చైర్, పోటీలు క్రీడలు, నిర్వహించడం జరిగింది ముగ్గుల పోటీలో మొదటి బహుమతి రెండవ బహుమతి గెలుపొందారు. వీరికి పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కె లక్ష్మి మొదటి బహుమతిఅందజేశారు రెండవ బహుమతి పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ లక్ష్మి అందజేశారు మ్యూజికల్ చైర్ లో మొదటి బహుమతి రవీనా, రెండవ బహుమతి అర్చన, లకుఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి కే రాజన్న ఎస్ గంగన్నలు అందజేశారు ఈ సందర్భంగా కే లక్ష్మి మాట్లాడుతూ ఆటలు శారీరకంగానే కాకుండా మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని అన్నారు ఈరోజు మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు ఆయన మహిళలను రెండవ శ్రేణి పౌరులుగా మాత్రమే చూస్తున్నారని మహిళలకు తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు మహిళా ప్రతిభకు తగిన గుర్తింపు దక్కాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గంగామణి గోదావరి,అనసూయ సునంద జమున గంగవ్వ రాజవ్వ తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసీ చెక్కు అందజేసిన డీసీసీ అధ్యక్షులు

వాయిస్ టుడే నిర్మల్ జిల్లా ప్రతినిధి 11: నిర్మల్ జిల్లా కేంద్రంలోని వార్డ్ నెంబర్ భాగ్యనగర్ కాలనీకి చెందిన వి.చంద్రం అనే వ్యతి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు .ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 2,50,000 ఎల్ఓసీ చెక్కును బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శుక్రవారం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. చెక్కు అందజేసేందుకు కృషిచేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి రావు గారికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ పురపాలక సంఘం అధ్యక్షులు గంద్రత్ ఈశ్వర్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీంరెడ్డి, కౌన్సిలర్ అన్వర్ ,ముజ్జు చౌస్,శామకూర రాము , తదితరులున్నారు.



# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లను తక్షణమే విరమించుకోవాలి: ఎం సాయిబాబా



సూర్యాపేట: జనవరి 11(వాయిస్ టుడేప్రతినిధి): రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు వివిధ వృత్తులలో పనిచేస్తున్నారని వారి సంక్షేమాన్ని తుంగలోకి తొక్కే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధివిధానాలు సరైనవి కాదని సిఐటియు ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు ఎం సాయిబాబు ప్రభుత్వాలను హెచ్చరించారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామ్మోహన్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆల్ ఇండియా సిఐటియు ఉపాధ్యక్షులు ఎం సాయిబాబు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడెల వల్ల రానిన రోజుల్లో కార్మికులకు అన్యాయం జరుగుతుందని రాష్ట్రంలో కోడులను అమలు చేయాలని చూస్తే కార్మికులు పోరాటానికి సిద్ధమవుతారని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో వివిధ రూపంలో వెల్ఫేర్ బోర్డు మార్పులను చేస్తూ బోర్డు నిధులను విచ్చలవిడిగా అప్డేట్ పేరుతో ఖర్చు చేస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని, రాష్ట్రంలో నూతన విధానాన్ని తీసుకొచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కార్మికుల సంక్షేమ పథకాల దరఖాస్తులకు నిధులు తక్షణమే విడుదల చేయాలని, ప్రమాదంలో మరణించిన కార్మికునికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు మేటర్నిటీ మ్యారేజ్ దహన సంస్కారాలకు ఇచ్చే 30 వేలను లక్ష రూపాయలకు పెంచాలని, 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి 6000 రూపాయలు పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు వంగూరు రాములు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రామ్మోహన్ రావు, ఆర్ కోటంరాజు ,వర్కింగ్ ప్రెసిడెంట్ ముదం శ్రీనివాస్ ,కోశాధికారి యల్క సోమయ్య గౌడ్, సిహెచ్ లక్ష్మీనారాయణ, అనంతల మల్లయ్య, సోములు ,లక్ష్మయ్య, ఉప్పలయ్య ,గాలయ్య, జంగయ్య, సాగర్ ,రాములు, నాగేశ్వరరావు ,రమేష్ ,బాలాజీ నాయక్ ,రాజేశ్వరి ,సుజాత, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక మాఫియా ఆగడాలు

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

**పోలీస్ శాఖ మైనింగ్ శాఖ రెవెన్యూ శాఖ**

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 11: నిర్మల్ జిల్లా సోన్ మండల్ గంజాల్ సోన్ మాదాపూర్ కుచాన్పల్లి కద్దతాల్ గ్రామ శివారులో శ్రీరాంసాగర్ బ్రిడ్జి. దిగువ భాగంలో ప్రవహిస్తున్న నది నుండి అక్రమంగా ఇసుక మాఫియా దారులు ఇసుకను తరలిస్తున్నారు. చుట్టుపక్కల పొలంలో ఉన్నటువంటి బోర్లు నీరు సరిగా అందడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నప్పటికీ తనకు ఇష్టం వచ్చిన రీతిలో వాగు నుండి ఇసుకను ఇష్టం వచ్చినట్టు తీసుకొని తరలిస్తున్నారు బయట అధిక ధరలకు అమ్ముకుంటూ. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం మేలుకొని తగు చర్యలు తీసుకొని ఇసుక అక్రమ ఆగడాలను అడ్డుకట్ట వేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. భూగర్భ జలాలు తగ్గి తమకు పంట సమయంలో నీటి కొరత ఏర్పడుతుందని అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలకు తీసుకోవడం లేదని వాపోతున్నారు.

**నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు**

అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యాన్ని వదలడం.లేదు ఒకపక్క పోలీస్ స్టేషన్ కు అతి సమీపంలో ఇసుక రవాణా జరుగుతున్నప్పటికీ పోలీస్ యంత్రాంగం కానీ రెవెన్యూ సిబ్బంది కానీ మైనింగ్ అధికారులు కానీ ఇటు వచ్చిన పాపాన పోలేదు దీంతో. అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా యదేచికంగా ఇసుక రవాణా చేస్తున్నారు. పరివాహక ప్రాంతంలో ఐదు నుంచి పది టక్టర్లుతో నిత్యం పదుల సంఖ్యలో ఇసుక రవాణా చేస్తున్నారు నది ఒడ్డున ఇసుకను డంపుగా చేసుకొని రాత్రి వేళల్లో చుట్టుపక్కల గ్రామాలకు నిర్మల్ వంటి పట్టణాలకు తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు ఇటువైపు వచ్చి చూడకపోవడం కోసం మెరుపు. సదురు ట్రాక్టర్ల డ్రైవర్లు మైనింగ్ లేదా రెవెన్యూ సంబంధిత అధికారులు పట్టుకుంటారని తెలిసినప్పటికీ ఎటువంటి భయం లేకుండా నడుపుతుండడం పలు అనుమానాలకు తావిస్తుంది.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో సౌకర్యాలు కల్పించాలి

**బి ఆర్ ఎస్ నేతల విమర్శ**



భద్రాచలం, జనవరి 11 (వాయిస్ టుడే): భద్రాచలం పట్టణం లో ని డబుల్ బెడ్ రూం ఇండ్ల లో కనీస సదుపాయాలు కూడా లేవని బి ఆర్ ఎస్ పార్టీ ఆరోపించింది. ప్రభుత్వ అధికారులు హడావిడిగా వరద బాధితులకు, కరకట్ట నిర్వాసితులకు, ఇతరులకు డబుల్ బేడ్ రూం ఇండ్లు కేటాయించినట్లు బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో. కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లకు మూడు రంగుల జెండా కలర్ వేసి ఈ ప్రభుత్వం ఇచ్చినట్టు ఆర్భాటం తప్ప ఎటువంటి కనీస సౌకర్యాలు లేవని ప్రజలు నివాసం ఉండడానికి వీలుగా లేవని అన్నారు. కనీస సౌకర్యాలు లేకుండా ప్రజలు ఏ విధంగా ఉండాలని వారు ప్రశ్నించారు.

ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా అంతా హడావుడిగా ఇల్లు ఎందుకు ఇచ్చినట్లు అని ప్రశ్నించారు. విద్యుత్తు, త్రాగునీరు వంటి కనీస సౌకర్యాలు లేకుండా ప్రజలు ఏ విధంగా నివాసం ఉంటారో ప్రభుత్వం చెప్పాలని అన్నారు. ఇప్పటికైనా డబల్ బెడ్ రూమ్ లబ్ధదారుల పై ప్రభుత్వానికి ఏమైనా ప్రేమ ఉంటే సంక్రాంతి పండుగ లోపు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చిందని ఆనంద పడాలో ఉండడానికి వీలు లేదు అని బాధ పడాలో అర్థం కాని స్థితిలో లబ్ధిదారులు ఉన్నారని వారు తెలిపారు. కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోతే లబ్ధిదారుల తో కలిసి బిఆర్ఎస్ పోరాడుతుందని వారు హెచ్చరించారు.



## ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

**జంగారెడ్డిగూడెం డిఎస్పి రవిచంద్ర**

**పేకాట కోడిపందాలకు దూరంగా ఉండాలి**

జంగారెడ్డిగూడెం, జనవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి) : సంక్రాంతి పండుగను ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, పేకాట కోడిపందాలకు యువత దూరంగా ఉండాలని జంగారెడ్డిగూడెం డిఎస్పీ రవిచంద్ర హితవు పలికారు. జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాలలో డి.ఎస్.పి సిబ్బందితో తిరుగుతూ సంక్రాంతి పండగను పురస్కరించుకొని కోడిపందాలు కోసం ఏర్పాటు చేసిన బరులను ధ్వంసం చేశారు. డీఎస్పీ స్వయంగా దగ్గరుండి ట్రాక్టర్ల, జెసిబి లతో బరులను ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం డిఎస్పీ మాట్లాడుతూ ప్రజలు పండగ సమయాలలో ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని అన్నారు. పేకాట కోడిపందాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. జూద క్రీడల వద్దు సాంప్రదాయ క్రీడలు ముద్దు అనే నినాధాన్ని నేటితరం యువతకు తెలియజేయాలని అన్నారు. జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారాన్ని జంగారెడ్డిగూడెం డిఎస్పి ఫోన్ నెంబర్ 9440796626 కు గాని డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ సూచించారు. అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

# కొండరెడ్ల కుటుంబాల్లో వెలుగు రేఖలు ప్రకాశించటమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి తుమ్మల



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 11 : కొండ రెడ్ల గ్రామాలలోని గిరిజన మహిళలు యువకులు ప్రత్యేక బాధ్యతతో ముందుకు వస్తే జిల్లా కలెక్టర్ పిఓ ఇతర శాఖల అధికారుల సమన్వయంతో కొండరెడ్ల కుటుంబాలలో వెలుగు రేఖలు ప్రకాశించే విధంగా అందించడమే కాక వారి కుటుంబాలకు పిల్లల విద్యాభివృద్ధికి సరే సహకారాలు అందించి వారి జీవనోపాధికి కృషి చేస్తారని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ చేనేత జౌళి మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నాడు దమ్మపేట మండలం మారుమూల పూసకుంట కొండ రేడ్ల గ్రామంలోని కొండరేడ్ల గిరిజన కుటుంబాల సంక్షేమం అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లడానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామిరెడ్డితో కలిసి జిల్లా అధికారులు మరియు గ్రామస్తులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని నమ్ముకొని జీవించే ఆదివాసి గిరిజనుల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ముఖ్యంగా కొండ రెడ్ల కుటుంబాలను భాహ్య ప్రపంచంలో జీవించే విధంగా వ్యవసాయం ఇందిరమ్మ ఇండ్లు పిల్లల చదువు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అన్నారు. గత మాసంలో కొండ రెడ్ల గిరిజనులు కోరిన ప్రకారము ఈ గ్రామానికి రహదారి సౌకర్యం కొరకు రాచన గూడెం పుసుకుంట మీదుగా ములకలపల్లి వెళ్లడానికి నాలుగు కోట్ల 18 లక్షల రూపాయలతో మూడు కలవట్ల నిర్మాణం ప్రారంభం చేయడం జరిగిందని, పుసుకుంటా కట్టుకూరు గ్రామములలో రైతుల వ్యవసాయం కొరకు 20 లక్షల పదకొండు వేల రూపాయల వ్యయంతో మూడు బోర్ వెల్స్, మూడు ఆయిల్ ప్లాంటేషన్ ప్రారంభించామని, పుసుకుంట గ్రామంలోని 376 మంది గిరిజనులకు గాను 4 లక్ష రూపాయల విలువగల 220 మంది మహిళలు చీరలు, జాకెట్లు పురుషులకు 217 మందికి లుంగీలు టవల్స్ జిపిఎస్ పాఠశాలలో చదువుకునే చిన్నారులకు ఒక్కొక్కరికి 868 రూపాయల విలువగల యూనిఫామ్, స్లిప్పర్స్, టీషర్ట్స్, బూట్లు రెండు జతల చొప్పున అందించడం జరిగిందని అన్నారు. 40 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని ఈ జిల్లాలోని మారుమూల గిరిజనుల సౌకర్యార్థం ఉద్యోగులు మనసుపెట్టి బాధ్యతగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. అనంతరం అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పి వి టి జి గ్రామాలకు 40 సంవత్సరాలలో జరగని అభివృద్ధి ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రిగారి చొరవతో పుసుకుంట గ్రామానికి రహదారి సౌకర్యం, కల్వర్టులు, కొండ రెడ్ల కుటుంబాలు జీవనోపాధికి అనేక సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేశానని, గిరిజన యువకులకు హైదరాబాదులో ఐఏఎస్ కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు మా ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ మారుమూల ప్రాంత గిరిజన యువత, రైతులు, గ్రామస్తులు గ్రామంలోని సౌకర్యాల కల్పనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, భూమి ఉన్న రైతులకు నీళ్లు బోరు వేసుకుంటే తప్పనిసరిగా పంటలు వేసుకోవచ్చు అని, అందులో ముఖ్యంగా ఆయిల్ ఫామ్ వేసుకొని అంతర్ పంటలుగా వివిధ రకాల కూరగాయల పంటలు వేసుకుంటే తప్పనిసరిగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. భూమిలేని రైతులు ఇంటి పక్కన ఉన్న పెరడులో ఈజీఎస్ ద్వారా పుట్టగొడుగుల పెంపకం మరియు పశువులకు పనికొచ్చే గడ్డి గేదెలు మేకలు గొర్రెల పెంపకం ద్వారా డైరీ ఫార్మ్ లో ఏర్పాటు చేసుకొని జీవించవచ్చని అన్నారు. గిరిజనులకు కావలసింది విద్య వైద్యం వ్యవసాయం పరంగా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి బాధ్యతగా చేసుకుంటే తప్పనిసరిగా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. మీకు ఏ రంగంలో మక్కువ ఉందో దానికి సంబంధించిన అంశాలు మా దృష్టికి తీసుకొని రావాలని తప్పనిసరిగా మీకు వెసులుబాటు కల్పించి అభివృద్ధి దిశగా నడిపిస్తామని అన్నారు. పూసుకుంట గ్రామంలో ఉన్న కమ్యూనిటీ హాలును జీవనోపాధికి పనికివచ్చే ఏదైనా ఒక ఎం ఎస్ ఎం ఈ యూనిట్ను ప్రారంభించుకుంటే పదిమందికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా ఈ సంవత్సరం గిరిజన కళాఖండాలకు సంబంధించిన స్టాల్స్ రివర్ ఫెస్టివల్ గా నామకరణం చేసి భద్రాచలం గోదావరి కలకత్తా పక్కన ప్రారంభించామని, మార్చి వరకు రివర్ ఫెస్టివల్ కొనసాగిస్తున్నామని అన్నారు.

అనంతరం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ పివిటిజి గ్రామాల అభివృద్ధికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా గిరి వికాసం కింద బోర్లు కరెంటు గిరిజన రైతులకు పామాయిల్ మొక్కలు అలాగే విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ గ్రామంలోనీ రైతులకు ఐటీడీఏ ద్వారా మూడు మోటార్లు అలాగే పది రోజుల్లో కరెంటు సౌకర్యము 15 రోజులలో బోర్లు వేయించడం జరిగిందని ప్రతి రైతుకు తప్పనిసరిగా కరెంటు మోటార్లు బోర్లు అందిస్తామని, హార్టికల్చర్ ద్వారా ఆయిల్ ఫాం సాగు అంతర్ పంటలుగా మునగ చెట్ల సాగు చేసుకునే విధంగా వెసులుబాటు కల్పిస్తామని, కొండ రెడ్ల గ్రామాలైన 8 హ్యాబి స్టేషన్ల లో 300 మంది కుటుంబాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు మాట్లాడుతూ కొండ రెడ్ల గ్రామాలలోని రైతులు మహిళలకు చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వారికి ఇష్టమైన రంగంలో శిక్షణలు అందించి సబ్సిడీ ద్వారా రుణ సదుపాయం కల్పించి వారి జీవనోపాధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీఎఫ్ఓ కృష్ణ గౌడ్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మధు, సిపిఓ సంజీవరావు, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, తాసిల్దార్ వాణి, ఎంపీడీవో రవి చంద్రారెడ్డి, డి టి ఆర్ వై ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఎఫ్ డి ఓ ఉదయకుమార్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకోట ఆలయంలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు పూజలు

వాయిస్ టుడే నిర్మల్ జిల్లా ప్రతినిధి 11: నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతనమైన దేవరకోట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజరులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఇందులో దేవరకోట ఆలయ చైర్మన్ కొండ శ్రీనివాస్, గండి రామన్న సాయిబాబా ఆలయ చైర్మన్ గంగోని భూరాజ్ ,నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు నండదేడపు చిన్ను,గాజుల రవి కుమార్ ,శమకూర రాము ,ఆలయ ధర్మకర్తలు శెట్పల్లి సంతోష్ ,గుల్లే రాజన్న ,చిరంజీవి ,నరేందర్ ,అంబాజీ ,పుప్పాల రాజేశ్వర్,తూప్రాన్ సురేష్ ,గడ్డింటి ప్రశాంత్ ,మనోజ్ తదితరులున్నారు.



## నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని డీసీసీ అధ్యక్షులకు వినతి

వాయిస్ టుడే నిర్మల్ జిల్లా ప్రతినిధి 11: నిర్మల్ జిల్లా దిలావార్పూర్ మండలం మాడెగం గ్రామ అనుబంధ గ్రామ పంచాయతీ గా ఉన్న కదిలే గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ ప్రజలు శుక్రవారం నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి తమ కాండ్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు గారు సానుకులంగా స్పందించి ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు కు కృషి చేస్థానాని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి ,మాజీ ఎంపీపీ పాల్దె అనిల్ ,మాజీ ఏఎంసీ చైర్మన్ దేవేందర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు తక్కల విద్యా సాగర్ రెడ్డి ,మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఏనుగు లింగ రెడ్డి ,గ్రామస్థులు వెంకట్ రావు ,దత్తు పటేల్ ,శంభాజీ పటేల్ ,ప్రకాష్ ,మల్లాజి దిగంబర్,నారాయణ్ తదితరులు ఉన్నారు.



## కుమ్మరి జాగృతి మరియు వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

వాయిస్ టుడే నిర్మల్ జిల్లా ప్రతినిధి 11: కుమ్మరి జాగృతి మరియు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను డిసిసి నిర్మల్ జిల్లా అధ్యక్షులు శ్రీ కూచాడి శ్రీహరి రావు గారు శుక్రవారం వారి నివాసం నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్ పర్సన్ గండ్రత్ ఈశ్వర్, కాంగ్రెస్ నిర్మల్ పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను, ఏఎంసి చైర్మన్ సోమ భీంరెడ్డి, పార్పెల్లి మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, కుమ్మరి జాగృతి నిర్మల్ జిల్లా అధ్యక్షులు భూసారపు గంగాధర్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి రఘు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాజారపు శ్రీనివాస్, కొత్తపల్లి నగేష్, కొత్తపల్లి రాజశేఖర్, సిలారి పెద్ద సాయన్న, సిలారి చిన్న సాయన్న తదితరులు పాల్గొన్నారు.



## మాదిగ కళాకారుల బస్సు యాత్రను విజయవంతం చేయండి

వాయిస్ టుడే ములుగు జిల్లా బ్యూరో జనవరి11: మంగపేట మండలంలో ఎం ఆర్ పి ఎస్ మరియ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల సమావేశం ఈసంపెల్లి సురేందర్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించగ, ఎంపెల్లి శంకర్ మాదిగ (మండల ఇన్చార్జి) ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ శనివారం జరిగే మాదిగల కళాకారుల బస్సు యాత్ర మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిగా ములుగు జిల్లా మంగపేట మండలంలోని ప్రారంభం గానున్న సందర్భంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు .తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ చేయాలని ఫిబ్రవరి 7న వేయి గొంతులు లక్ష డబ్బులు తో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాదిగలు హైదరాబాద్ నడి బొడ్డున డప్పు కొట్టి దండోరావేచి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని మాదిగ పల్లెలకు వస్తున్న మాదిగ కళాకారుల బస్సు యాత్రను విజయవంతం చేయాలనివారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిల్ల సురేష్ మాదిగ జిల్లానాయకులు మరియు పరికి శ్రీను మాదిగ,గాజర్ల రాజు మాదిగ,యాసం హరీష్ మాదిగ,నైనరపు కేశవులు మాదిగ, ఎమ్మెస్ పి జిల్లానాయకులు జర్నలిస్టుల సంఘం జిల్లా నాయకులు మరియు పాల్గొన్నారు.




## లక్ష్మీపల్లిలో ముగ్గుల పోటీలు ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేత

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జనవరి 11: (దేవరకద్ర )దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లిలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రాంగణాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా, సంప్రదాయాలను అందమైన ముగ్గులు వేసి వాటిని రంగులతో అలంకరించారు. తెలుగు సంస్కృతి ఉట్టి పడేలా భోగి మంటలు, గొబ్బెమ్మలు , హరిదాసు చిత్రాలు వంటి అందమైన రంగవల్లులు తీర్చిదిద్దారు. అందమైన , ఆకర్షణీయంగా, సందేశాత్మకమైన ముగ్గులు వేసి విద్యార్థులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. వివిధ రకాల ఆకృతులతో అందమైన ముగ్గులు వేయడంలో విద్యార్థినులు ఒకరికొకరు పోటీ పడ్డారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వాకిటి అరుణ, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎస్.కల్పన, ఉన్నత పాఠశాల కు చెందిన మహిళా ఉపాధ్యాయులు సుజాత, ఆస్రఖాద్రి లు వ్యవహరించారు. పాఠశాల స్థాయిలో నిలిచిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మహబూబ్ నగర్ కు చెందిన మోనిక డిజిటల్ ఆధ్వర్యంలో బహు మతుల ప్రదానోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన దొబ్బలి చిన్నారి, మాడమోని సింధు లు ప్రథమ స్థానం , అశ్విని కుమారి,వైశాంతిలు ద్వితీయ బహుమతి, బల్సు చందన , లక్ష్మీ లకు తృతీయ బహుమతి నవ్య , హిందులకు ప్రోత్సాహక బహుమతులు ల అందజేశారు . మోనికా డిజిటల్ అధినేత లయన్ కె.ప్రతాప్ రెడ్డి సహకారంతో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, ఉన్నత,ప్రాథమిక పాఠశాలల హెచ్ యం లు కె కె శ్రీనివాస్, ఎస్.కల్పనలు విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వర్ రెడ్డి, మురళీధర్, శంకర్, కమల్ రాజ్, మదన్ మోహన్, సుజాత, అహ్మద్, వెంకట్రాములు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో పలువురుని పరామర్శించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

వాయిస్ టుడే నిర్మల్ జిల్లా ప్రతినిధి 11: మంత్రి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి శనివారం మామడ మండలం నూ సాంగ్వి సోన్ మండల్ లోని మాదాపూర్ లెఫ్ట్ పోచంపాడు గాంధీనగర్ గ్రామంలో పలువురిని పరామర్శించారు ఇటీవల మృతి చెందిన వారి చిత్రపటాల కు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ చైర్మన్ కృష్ణ ప్రసాద్ రెడ్డి ఆత్మ చైర్మన్ గంగారెడ్డి ముత్యం రెడ్డి వినోద్ కుమార్ వకీల్ పాల్గొన్నారు.



## అయోడిన్ మరి ఆరోగ్యం పై కళాకారుల ప్రదర్శన




వాయిస్ టుడే నిర్మల్ జిల్లా ప్రతినిధి 11: నిర్మల్ జిల్లా: లక్ష్మన్ చందా మండలం :- ధర్మారం గ్రామంలో ఆశీర్వాద్ స్టార్ట్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో శనివారం రోజున అయోడిన్ పై కళాకారులు ప్రజలకు ప్రదర్శన నిర్వహించారు. మందబుద్ధి, శారీరక ఎదుగుదల లోపిస్తుందని పాటలతో అర్థమయ్యే విధంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పల్లె దావకాన వైద్య బృందం మాట్లాడుతూ ఆహారంలో అయోడిన్ సరైన మోతాదులో లేకపోవడం వల్ల అయోడిన్ లోపం ఏర్పడుతుందన్నారు.గాయిట ర్ థైరాయిడ్ వంటి రుగ్మతలు వస్తాయని అన్నారు. అందుకు గర్భవతులు, బాలింతలు పిల్లలు అయోడిన్ ఉన్న సి విటమిన్ ఫుడ్ చేపలు మరియు రొయ్యలు కూరగాయలు ఆకుకూరలు పాలు నాణ్యమైన పౌష్టికాహారం ప్రతిరోజు నిత్యం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ మునిగాల హుస్సేన్, ఓ ఆర్ డబ్ల్యు జి.శివ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు శ్రీ గీత, ధర్మారం పంచాయతీ సెక్రెటరీ జి. మేఘన మరియు ధర్మారం ప్రజలు పాల్గొన్నారు.



## కీర్తిశేషులు ఆరుట్ల రామచంద్రారెడ్డి కమలాదేవి గార్ల స్మరక కీడోత్సవాలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: పాఠశాలలో జరిగిన క్రీడోత్సవాలు పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాదగిరిగుట్ట(బాలుర) క్రీడాకారుల విజేత పులగం. మాళవిక . హర్షి త గీతిక. సంవిత. మాధురీ. ద్వితీయ స్థానం పొందా రు. క్రీడా భాగంలో విజేత ల వివరాలను పాఠశా ల పిజే కాల్ డైరెక్టర్ బళ్లా రి. సుజాత తెలియజేశారు. క్రీడాకారులను ప్రధానోపాధ్యారాలు శ్రీమతి శరత్ యామిని మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారని. పాఠశాల బళ్లారి సుజిత తెలియజే శారు.

# మంత్రి చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం )జనవరి11:సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల లబ్ధిదారులకు వ్యవసాయ మార్కెట్ యార్డు లో కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారాక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. 330 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులును అందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ..కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న,వైస్ చైర్మన్ అనిత ,సింగిల్ విండో చైర్మన్ శివయ్య, కౌన్సిలర్లు , హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, ఆర్డీవోలు ,ఎమ్మార్వో లుతదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి చెక్కులపంపిణీ ప్రతిసారి మండల రెవెన్యూ అధికారులు అందిస్తున్నారు.కాని ఈసారి మీతో సమావేశం కావడానికి నేనే చెక్కుల పంపిణీ కార్యక్రమం తీసుకున్నామన్నార. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం అందిస్తున్నామని తెలిపారు. 2 లక్షల రూపాయలవరకు రైతు రుణమాఫీ పూర్తి చేశామన్నారు .సన్న వడ్ల కు 500 బోనస్ ఇస్తున్నాం.. ఆరోగ్య శ్రీ 5నుండి 10 లక్షలకు పెంచుకున్నామన్నారు.ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుంది.పారదర్శకంగా ఇల్ల కేటాయింపు జరుగుతుందని చెప్పారు. రైతు భరోసా ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. గుట్టలు ,పుట్టలు,కొండలకు కాకుండా పంట వేసే యోగ్యం ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు . భూమి లేని రైతు కూలీలకు 12 వేలు ఇస్తమన్నారు. గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు..కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాల నుండి 600 బస్సులను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి చెక్కుల తీసుకున్న వారు దుబారా చేయవద్దు పిల్లల చదువులకు ఉపయోగించాలని మంత్రి కోరారు. 330 చెక్కులకు మూడు కోట్ల ,ముప్పై లక్షల, 38 ,240 రూపాయలు చెక్కుల రూపంలో అందించారు. మీకు ఏ సమస్య ఉన్నా మంత్రి దృష్టికి తీసుకురావాలని కోరారు .సమస్య పరిష్కారం చేయడానికి ప్రయత్నిస్తానని తెలిపారు.



## సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలను కార్పొరేషన్‌లో కలపొద్దు

### సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటికి వినతి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 11: సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో విలీనం చేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం సీనియర్ నాయకులు కాషాయం ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా కాసాని మాట్లాడుతూ సుజాతనగర్ మండలంలోని సుజాతనగర్, నాయకులగూడెం, కోమటిపల్లి, నిమ్మలగూడెం, లక్ష్మీదేవి పల్లి, మంగపేట, నరసింహసాగర్ గ్రామ పంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో విలీనం చేస్తున్నట్లు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకట్టించిందనీ సుజాతనగర్ మండలం ప్రస్తుతం ఇంకా గ్రామీణ స్వరూపంతోనే ఉందనీ అన్నారు.మండలంలో సుమారు ఐదు మంది వ్యవసాయ కూలీలు పనిచేస్తున్నారనీ తెలిపారు.సుజాతనగర్ మండలంలో చిన్న సన్న కారు రైతులు, చిన్న చిన్న చేతివృత్తిదారులు, కూలీలు వ్యవసాయం వ్యవసాయ అనుబంధ రంగాలపై పని చేసుకుంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారనీ అన్నారు .కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వలన ఉపాధి హామీ పథకం రద్దయి వ్యవసాయ కూలీలకు పని దొరక్క బతుకు కష్టంగా మారుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఏడు గ్రామాలు కూడా పేద రైతులు వ్యవసాయ కూలీలు చేతి వృత్తిదారులు అధికంగా ఉండి ఇంకా అర్బన్ స్వభావం రాని గ్రామాలుగా ఉన్నాయని తెలిపారు.సుజాత నగర్ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన సుజాత నగర్ మండలం ఏర్పడి కూడా ఎనిమిది సంవత్సరాలు మాత్రమే అయింని మండల కేంద్రంగానే పూర్తి స్థాయి అభివృద్ధి కానీ ఈ ప్రాంతాన్ని కార్పొరేషన్ లో కలపడం వలన ప్రజల ఉపాధి దెబ్బ తినడమే కాకుండా అధిక పన్నుల భారం కూడా పేదలపై పడే అవకాశం ఉందనీ,అందుకని పేద వ్యవసాయ కూలీలు చిన్న సన్నకారు రైతులు చేతివృత్తులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అర్బన్ స్వభావం రాని సుజాత నగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో విలీనం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకొని మండల కేంద్రంగానే సుజాతనగర్ ను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ కున్సోత్ ధర్మ వీర్ల రమేష్ మండల కమిటీ సభ్యులు కాట్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టత చర్యలు చేపట్టాలి: ఎస్పీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి: జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టత చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు శనివారం పట్నంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ మయూరి హెూటల్ ఏరియా లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పర్యవేక్షించారు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి రాజేష్ మీనా టౌన్ సీఐ ప్రవీణ్ఎస్సై అశోక్ పాల్గొన్నారు.

## మామడ మండల మాల సంఘం ఎన్నికను జయప్రదం చేయండి



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 11: ఎస్సీ వరికరణ వ్యతిరేక పోరాట సమితి మాల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున జరిగే మామడ మండలం మాల సంఘం ఎన్నికను విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్ అన్నారు మండలంలోని అన్ని గ్రామాల నుంచి మాల సంఘం సభ్యులు నాయకులు అందరూ కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు దేవుళ్ళ మధు, సంపెర్ల రత్నయ్య, సూర్య, సుధాకర్, నవీన్, రోడ్డ గంగన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఒగ్గు కళాకారుల క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తెలంగాణ రాష్ట్ర ఒగ్గు బీర్ల కళాకారులు సంక్షేమ సంఘం క్యాలెండర్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. జనగాం జిల్లా ఒగ్గు బీర్ల కళాకారుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం గారు క్యామ మల్లేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఒగ్గు కళాకారుల డోల్లతో ఘనస్వాగతం పలికారు.అనంతరం ఒగ్గు కళాకారుల క్యాలెండర్ ని ఆవిష్కరించారు.



## జ్ఞానోదయ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో సంక్రాంతి సంబరాలు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి11: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల వారి ఆధ్వర్యంలో ఈరోజు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులతో రకరకాల ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. సంక్రాంతి సంబరాల్లో భాగంగా సంక్రాంతి అలంకరణలో పాలు పొంగించడం సంక్రాంతి పండుగ కు గారెలు సకినాలు అరిసెలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులకు మన పండుగల సాంప్రదాయాన్ని తెలిపేందుకు ఇటువంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం కాలేజీలో నిర్వహిస్తామని అన్నారు.



## తవక్కల్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

రామకృష్ణాపూర్ జనవరి 11 (వాయిస్ టుడే): పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ట్రస్మా జిల్లాఅధ్యక్షుడు, తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల పేరెంట్స్, జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల టీచర్స్ కు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఆదిలాబాద్ ,మెదక్, కరీంనగర్,నిజామాబాద్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి సురేందర్ రెడ్డి హాజరై పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి, ట్రస్మామంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, ట్రస్మా నాయకులు జుల్ఫీ కేర్, మమతా, రామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో " భగవాన్ సూపర్ మార్కెట్ " ప్రారంభం

### నూతన ఒరవడితో సూపర్ మార్కెట్

### ఎంఎల్ఏ తెల్లం వెంకటరావు



భద్రాచలం, జనవరి 11 (వాయిస్ టు డే ). అధునాతన ఒరవడి తో ప్రజలకు అన్ని రకాల వస్తువుల్ని ఒకే చోట అందుబాటు లో ఉంచుతూ భద్రాచలం లో " భగవాన్ సూపర్ మార్కెట్ " ప్రారంభమైంది. సుమారు ఐదు దశాబ్దాల పాటు వ్యాపార రంగం లో అనుభవం గడించిన స్థానిక ప్రముఖులు, సామాజిక సేవకులు గేదెల శివ శంకర్ రావు, జి. ప్రభావతి దంపతులు నూతనం గా భగవాన్ సూపర్ మార్కెట్ నీ ఏర్పాటు చేశారు. శనివారం భద్రాచలం ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు, పలువురు స్థానిక వ్యాపార, రాజకీయ ప్రముఖులు తో కలిసి సూపర్ మార్కెట్ ను ప్రారంభించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం లో ఇంత భారీ స్థాయి లో, నూతన ఒరవడి తో సూపర్ మార్కెట్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఎంఎల్ఏ తెల్లం వెంకటరావు పేర్కొన్నారు. ఇప్పటికే భగవాన్ స్వీట్స్ పేరుతో నాణ్యమైన, ఆరోగ్యకరమైన స్వీట్స్ ప్రజలకు అందిస్తున్న శంకర్ రావు, ప్రభావతి లను ఎంఎల్ఏ ప్రశంసించారు. నూతన వ్యాపారం కూడా అభివృద్ధి జరగాలనీ ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు. ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. శంకర్ రావు, ప్రభావతి దంపతులు సుమారు ఐదు దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు కు సుపరిచితులు గా ఉన్నారు. భగవాన్ స్వీట్స్ పేరు తో వ్యాపారం నిర్వహిస్తూ ఈ దంపతులు రాజకీయ, సేవా రంగాల్లో ముందున్నారు. జి. ప్రభావతి గతం లో భద్రాచలం సీపీఎం పార్టీ తరపున 2000 – 2005 కాలం లో జడ్పీటిసి గా గెలిచి పనిచేశారు. దంపతులు ఇద్దరూ లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సంస్థల్లో ఉంటూ సేవలందిస్తున్నారు. ప్రభావతి శంకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2008 లో విశాఖపట్టణం లో వైజాగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పేరు తో, శంకర రావు ఛైర్మన్ గా ఇంజినీరింగ్ కళాశాల ను ఏర్పాటు చేసి నడిపిస్తున్నారు. ఈ దంపతుల ఇద్దరు పిల్లలు క్రాంతి కుమార్, వివర్ణ లు డాక్టర్లు కావడం తో ఆరేండ్ల క్రితం తమ తల్లిదండ్రుల పేరుతో భద్రాచలం లో " ప్రభా శంకర్ హాస్పిటల్" ను ప్రారంభించి వైద్య సేవలు అందిస్తున్నారు. కరోనా సమయం లో డాక్టర్ క్రాంతి కుమార్ కరోనా రోగులకు చాలా గొప్ప సేవలు అందించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ దంపతులు అన్నీ విధాల ఈ ప్రాంత అభిమానం చూరగొన్నారని, రుచికి, శుచి కి భగవాన్ స్వీట్స్ పెట్టింది పేరని పలువురు ప్రముఖులు సూపర్ మార్కెట్ ప్రారంభ సందర్భం గా వ్యాఖ్యానించారు.

భగవాన్ స్వీట్స్ అధినేత జిఎస్.శంకర్రావు–ప్రభావతి లు మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణంతో పాటు చుట్టుపక్కల పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన మిఠాయిలను అందిస్తూ నమ్మకమైన వ్యాపారాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలు, వినియోగదారులు తో నిరంతరం సత్సంబంధాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఆహార దినుసులు, నిత్యవసర వస్తువులు, తిను బండారాలు, గిఫ్ట్ ఆర్టికల్స్, ప్లాస్టిక్, స్టీల్ వస్తువులు అన్నీ ఒకే చోట లభించేలా సూపర్ మార్కెట్ ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రత్యేకం గా ప్రజల ఆరోగ్యం దృష్ట్యా చెక్కగానుక నూనెలు, మిల్లెట్స్ ను సరసమైన ధరలతో అందుబాటు లో ఉంచుతున్నట్లు తెలిపారు. నాణ్యమైన బియ్యం, పప్పు దినుసులుతో పాటు ఇతర కిరాణా సామాగ్రి నీ, చిన్నారులకు ఆరోగ్యకరమైన స్నాక్స్ అందుబాటులోకి తీసుకొచినట్లు వారు చెప్పారు. భద్రాచలం పుణ్య క్షేత్రం కనుక పూజా సామాగ్రి నీ కూడా విక్రయిస్తున్నట్లు చెప్పారు. చిన్నారులకు క్రీడా సామాగ్రి, నాణ్యమైన గ్యారెంటీ గల వస్తువులను ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. అన్ని వస్తువులను హెూల్ సేల్ ధరలకే అమ్ముతున్నట్లు తెలిపారు. 1978 వ లో భద్రాచలం లో చిన్న గా స్వీట్స్ వ్యాపారం ప్రారంభించిన తమను ఇంత వాడిగా చేసిన ప్రజల కు తమ కుటుబం ఎంతగానో రుణపడి ఉంటుందని శంకర్ రావు అన్నారు. మిఠాయి వ్యాపారముతో పాటు, తమ వ్యాపార ప్రస్థానం లో సూపర్ మార్కెట్ తో మరో ముందడుగు వేస్తున్నట్లు చెప్పారు. గతం లో మాదిరిగానే ప్రజలు తమను ఆదరించి, ఆశ్వీరదిస్తారనే విశ్వాసం ను శంకర్ రావు, ప్రభావతి దంపతులు వ్యక్తం చేశారు.



## శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ దీక్ష భూమి జాతర మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 11: నార్నూరు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ దీక్ష భూమి జాతర మహెూత్సవ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంత్ శ్రీ ప్రేమ్ సింగ్ మహారాజ్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి ఏడాది ఎంతో భక్తిశ్రద్ధలతో బంజార సోదరులు ఈ జాతరను నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.అభివృద్ధి విషయంలో ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు ముందు వరుసలో ఉండి సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం కల్పిస్తుందన్నారు. సంత సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 12 జనవరి 2025



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ గోదారంగా నాథస్వామి గోదాదేవి కళ్యాణం మహోత్సవాలు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 11: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని కళ్యాణ మహోత్సవంలో అత్యధిక భక్తులు హాజరైఅయి కల్యాణ అనంతరం శ్రీ రంగనాథ గోదాదేవి అమ్మవార్ల దివ్య ఆశీస్సులు పొందారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పరిమి నరసయ్య, గంగపుత్ర సంఘ అధ్యక్షులు ఆర్మూర్ నరేందర్,కౌన్సిలర్ జక్కని సుజాత కుందన్, తోపారపు రాజేందర్,వాల్కోట్ పురుషోత్తం,ప్రోహార్ హేమ చందర్, తోపారం నాగయ్య,ఆర్మూర్ పోచయ్య,పడిగెల వెంకటేష్, మంచాల శ్రీనివాస్ కంఠం శరత్ కుమార్ భక్తులు పాల్గొన్నారు.



## మార్కండేయ ఆలయ పునానిర్మాణానికి 1,01,116 ధర్మపురి వెంకటరమణ విరాళం

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి11: జగిత్యాల్ జిల్లా మెటుపల్లి పట్టణంలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ఆలయ పున నిర్మాణ కోసం ధర్మపురి వెంకటరమణ కేశవ హాస్పిటల్ వారు అక్షరాల ఒక లక్ష ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు 1,01,116 విరాళంగా ఇచ్చి శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో మహారాజ పోషకులుగా సభ్యత్వం తీసుకోవడం జరిగింది.

ఆలయ కమిటీ పద్మశాలి సంఘం అధ్యక్షులు ధ్యావనపెల్లి రాజారామ్ కి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు1,01,116- విరాళంగా రాజారాం, ఆనంద్,భాస్కర,సత్యం,నరేష్, గురుడు హన్మాండ్లు,మ్యాన సతీష్, వడ్డేపల్లి చిన్న చిన్నయ్య,శ్రీనివాస్ గంగాధర్,రమణ,శ్యామ్, వివేకానంద్,మచ్చేందర్,ప్రవీణ్, సాంబారి హరీష్,వంగరి ద్విజేంద్రనాథ్ పాల్గొన్నారు.



## నరేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి11: జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ మెటుపల్లి మండలం వేంపేట గ్రామానికి చెందిన మారు నరేందర్ రెడ్డి కుమారుడు మారు సిద్ధార్థ రెడ్డి ఇటీవల ఆత్మహత్య చేసుకుని మరణించగా ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గ్రామంలోని నరేందర్ రెడ్డి స్వగృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,కోరుట్ల వ్యవసాయ మార్కెట్ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి,నల్ల తిరుపతి సురేందర్ రెడ్డి,ఏళ్లాల రాజలింగం,మారంపల్లి రమేష్,పెంటపర్తి శ్రీనివాస్,తుమ్మల లింగారెడ్డి తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే చేతుల మీదుగా తపస్ నూతన క్యాలండర్ ఆవిష్కరణ

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 11: TPUS(తపస్) 2025 నూతన కాల మానిని,మరియు, డైరీ ,లను ఆవిష్కరించిన గౌరవ కామారెడ్డి శాసన సభ సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణా రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపస్ జాతీయ వాద సంఘం గా విద్యార్థులలో ,ఉపాధ్యాయులలో,జాతీయ భావాన్ని ప్రేరేపించాలని ,మరియు రాబోయే ఉపాధ్యాయ, పట్టభద్రుల MLC ఎన్నికలలో కరీంనగర్, మెదక్ అదిలాబాద్ , నిజామాబాద్ జిల్లాల అభ్యర్థులు కొమురయ్య , అంజిరెడ్డి లను మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించా లని కోరారు .జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి భునెకర్ సంతోష్, జిల్లా బా ద్యులు,లక్ష్మీపతి ,ఆంజనేయులు,,రాజశేఖర్ ,తగ్లేపల్లి భాస్కర్, %వీ% సంతోష్ , పవన్ , దత్తాచారి ,శ్యాం గౌడ్, సంతోష్ ,శ్రీనివాస్ గౌడ్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# లాల్ బహదూర్ శాస్త్రి సేవలు చిరస్మరణీయం

## శాస్త్రి వర్ధంతి కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 11: స్వాతంత్ర్య సమర యోధుడిగా, మాజీ ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం,మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి అన్నారు.

భారత దేశ మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..........................జై జవాన్, జై కిసాన్'అంటూ ఆయన ఇచ్చిన పిలుపు నేటికీ ప్రతిధ్వనిస్తూనే ఉందన్నారు. ఆయన తీసుకున్న ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు దేశాన్ని శిఖరాగ్రాన నిలిపాయన్నారు.

నేడు లాల్ బహదూర్ శాస్త్రిగారి సేవలు దేశానికి ఎంతో మేలు చేశాయని గుర్తు చేశారు. సత్యాగ్రహమే ఆయుధంగా.. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీతో కలిసి అనేక ఉద్యమాలు పోరాటాలు చేశారని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో చురుకుగా పాల్గొన్న లాల్ బహదూర్ శాస్త్రి దేశం కోసం సర్వం త్యజించి,నిజాయితీగా పనిచేశారని అన్నారు. మహానీయులు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.

ప్రధానంగా ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా,సహాయ నిరాకరణ వంటి ఎన్నో ఉద్యమాలు అహింసా మార్గంలో చేపట్టి బ్రిటిష్ వారిని దేశం నుండి పారద్రోలారన్నారు.

ఆ మహనీయుల నిస్వార్థ సేవలు, త్యాగాల ఫలితంగా మనమీనాడు స్వేచ్ఛా వాయువులు పీల్చుకోగలుగుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మంచి ఆలోచనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెటుపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,మున్సిపల్ కోఆప్షన్ మార్గం గంగాధర్,కోఆప్షన్ పన్నాల మాధవరెడ్డి,నాయిని సురేష్,తిమ్మాపూర్ గ్రామ సింగిల్ విండో చైర్మన్ శ్రావణ్,జాజాల రాజగోపాల్,బుర్ర మహేందర్ గౌడ్,పొన్నాల ఎలేష్,ఎండీ జాకీర్ పాల్గొన్నారు.



## సైకాలజీస్తుల సేవలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

### ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి

కరీంనగర్ జనవరి 11(వాయిస్ టుడే)సైకాలజిస్ట సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి అన్నారు.. శనివారం నగరంలోని ఆల్ఫోర్స్ టైనీ టాట్స్ లో టీపీఏ రాష్ట్ర శాఖఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డైరీలు క్యాలెండర్లను ముఖ్యఅతిథిగా హాజరైనఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యాసంస్థకు సైకాలజిస్ట అవసరం ఉందని అన్నారు. సైకాలజిస్ట అవసరం మేరకు కౌన్సిల్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని అన్నారు. సైకాలజిస్ట్ సేవలు ఎంతో అమూల్యమైనవని వాటిని అవసరమైన వారు వినియోగించుకొని మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రామచందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 1400 మంది సైకాలజిస్టు ఉన్నారని వీరి అవసరాలను గుర్తించి వెంటనే కౌన్సిల్ ఏర్పాటు చేయాలని కోరారు.. తమ సంస్థ ద్వారా వేలాదిమందికి ఉచిత కౌన్సిలింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు.. ప్రతి జిల్లాలో తమ కమిటీలు ఉన్నాయని వాటి ద్వారా ప్రజలకు అన్ని విధాలుగా మానసిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని అన్నారు.. కార్యక్రమంలో కార్యక్రమంలో కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రా మల్లేశం అధ్యక్షత వహించగా సిరిసిల్ల పెద్దపల్లి జిల్లాల అధ్యక్షులు డాక్టర్ వై ఆంజనేయులు, మ్యాజిక్ రాజా, అలవాల ఈశ్వర్, సైకాలజిస్టు మెతుకు సత్యం, అనురాధ, ప్రణయ్ మీసాల లలిత, రాధిక శ్రీనివాస్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజాతో తెగిన చేతివేలు



బీబీనగర్: దారం తగిలి చేతివేలు నరం తెగిందంటే నమ్ముతారా.. నమ్మాల్సిందేనండీ.. అది మామూలు దారం కాదు చైనా మాంజా.. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్నారులు, యువకులు సరదాగా పతంగులు ఎగురవేసేందుకు వినియోగించే మాంజా మరికొందరి పాలిట శాపంగా మారుతోంది. చైనా మాంజాను ప్రభుత్వం నిషేధించినా అధికారుల పర్యవేక్షణ లోపంతో మార్కెట్లో క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. బీబీనగర్ గౌడబస్తీకి చెందిన పంజాల ప్రకాష్‌గౌడ్ ఎయిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు. డిసెంబరు రెండో వారంలో ఆసుపత్రి విధుల నుంచి మధ్యాహ్న భోజనానికి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా బీబీనగర్ స్టేజ్ సమీపంలో ఓ తెగిన పతంగి మాంజా చేతికి తగిలి ఎడమ చేతివేలు నరం తెగింది. తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు ఆసుపత్రిలో చేర్పించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చైనా మాంజా వినియోగించకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## దాతృత్వానికి దారి




నార్కట్‌పల్లి గ్రామీణం: సాయం చేయాలంటే డబ్బే ఉండాల్సిన అవసరం లేదు.. మనసుంటే చాలు అని నిరూపిస్తున్నారు నార్కట్‌పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఒక గ్రూప్‌గా ఏర్పడి కార్యక్రమాలు చేయడం చూస్తుంటాం. కానీ ఈ పాఠశాలలో 1995 నుంచి 2018 వరకు చదువుకున్న విద్యార్థులు స్వాన్ (స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నార్కట్‌పల్లి) గ్రూపుగా ఏర్పడ్డారు. ఆ పాఠశాల పూర్వ ఉపాధ్యాయుడు మావిళ్ల సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఈ గ్రూపు నడుస్తోంది. ప్రస్తుతం 700 మంది సభ్యులు ఉన్నారు. ప్రతి బ్యాచ్‌కు ఒక అధ్యక్షుడు ఉండి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.

నార్కట్‌పల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన వారు రూ.1000 చెల్లించి స్వాన్‌లో సభ్యత్వం పొందవచ్చు. వీరు ప్రమాదవశాత్తూ మరణించినా.. శాశ్వత అంగవైకల్యం పొందితే బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు అందజేస్తారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి దోహదపడుతూ పేద విద్యార్థులకు సాయం చేస్తున్నారు. పదో తరగతి వారికి స్టడీ మెటీరియల్ అందజేయడం.. ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి ఆర్థికసాయాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాదిలో పాఠశాల కోసం సైన్ బోర్డు రూ.7500, స్వాన్ ప్రతిభా పురస్కార్ రూ.20 వేలు, క్రీడా సామగ్రికి రూ.20వేలు, ఇతర అభివృద్ధి పనులకు రూ.50వేలు చొప్పున ఖర్చు చేశారు.

## ఆల్ప్రాజోలం తయారీ ముఠా గుట్టురట్టు

**రెండు విడతల్లో ఎనిమిది మంది అరెస్టు**

**నిందితుల రూ.60 కోట్ల ఆస్తులు గుర్తించినట్లు ఎస్పీ వెల్లడి**

సంగారెడ్డి అర్బన్: ఆల్ప్రాజోలం తయారీ దందాను సంగారెడ్డి జిల్లా పోలీసులు గుట్టురట్టు చేశారు. ముఠాలో మొత్తం 17 మంది సభ్యులు ఉన్నారు. కొద్ది రోజుల కిందట ముగ్గురిని, శనివారం ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మిగతా వారికోసం గాలింపు చేపట్టారు. సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపిన వివరాలు.. మెదక్‌లోని పిట్లంబేస్‌కు చెందిన గిర్మగౌని సుధీర్‌గౌడ్ స్థిరాస్తి వ్యాపారి. కొంతకాలంగా పటాన్‌చెరు మండలం ముత్తంగిలో నివాసం ఉంటున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం సంపాదించాలనే అత్యాశతో ఆయన భార్య శ్రీవాణి, తమ్ముడు ప్రభుగౌడ్, గుమ్మడిదల మండలం కానుకుంటకు చెందిన కల్లు వ్యాపారి విశాల్‌గౌడ్‌తో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. కల్లులో మత్తుకోసం కలిపే ఆల్ప్రాజోలాన్ని కల్లు దుకాణాలకు సరఫరా చేసేలా ప్రణాళిక రచించారు. ఈ క్రమంలో గుమ్మడిదలకు చెందిన సాయిగౌడ్, పటాన్‌చెరు మండలం ముత్తంగికి చెందిన బిశ్వేశ్వర్‌సింగ్‌తో కలిసి 2023 మేలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాచారంలో సాయిప్రియ రసాయన పరిశ్రమను కొనుగోలు చేశారు. ముత్తంగికి చెందిన స్థిరాస్తి వ్యాపారి రాజేశ్వర్‌శర్మ జోషి, సుధీర్‌కు డ్రైవర్‌గా పనిచేసే బోడ శశికుమార్, బిశ్వేశ్వర్‌సింగ్, సుధీర్‌గౌడ్‌లు కలిసి సాయిప్రియ పరిశ్రమలో ఆల్ప్రాజోలం తయారీ యంత్రాన్ని బిగించారు. ఒకేసారి 50 కిలోల చొప్పున నెలకు 1, 2 సార్లు ఆల్ప్రాజోలం తయారు చేసేవారు. కిలోకు రూ.4 లక్షల చొప్పున హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లోని కల్లు దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. వెలుగులోకి ఇలా.. గతేడాది డిసెంబరు 31న అశోక్‌గౌడ్, లింగన్నగారి నారాయణమూర్తి గౌడ్, డి.సాయిలు అలియాస్ రాజు ఆల్ప్రాజోలం రవాణాకు వెళ్తుండగా గుమ్మడిదల మండలం మంగాపూర్ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. సరకును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

# అభివృద్ధి మరిచి తిట్లతోనే సరి



భువనగిరి: అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలును మరిచిపోయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంపై తిట్ల పురాణంతోనే కాలయాపన చేస్తున్నారని భారాస జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే.. ఏడాది పాలనలో చేసిందేమీ లేదన్నారు. అసెంబ్లీలో బయట ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న కేసీఆర్, నాయకులు కేటీఆర్, హరీశ్‌రావులను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ప్రజలు రోడ్లపై తిరగనివ్వరని, తిరగబడే రోజులు దగ్గరికి వచ్చాయన్నారు. పార్టీ నాయకులు డాక్టర్ జడల అమరేందర్, కొల్పుల అమరేందర్, ఎనబోయిన ఆంజనేయులు, అతికం లక్ష్మీనారాయణగౌడ్, సుబ్బూరు బీరు మల్లయ్య, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, జడల యాషీల్‌గౌడ్, రేకల శ్రీనివాస్, మజార్, అజీమ్ పాల్గొన్నారు.

ప్రభుత్వం మరిచిపోయిన వాగ్దానాలు గుర్తు చేస్తే తమ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ వారు దాడి చేయడం ఏమిటని భారాస నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రశ్నించారు. భారాస జిల్లా కార్యాలయంపై దాడి అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అనుచితంగా వ్యాఖ్యానించారని, అయినా భరించామని గుర్తు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ పథకం ప్రకారం చేయించిన దాడిగా అనుమానాలు వ్యక్తమౌతున్నాయన్నారు. పోలీసులు ఉన్నా ఎందుకు అడ్డుకోలేదని శేఖర్‌రెడ్డి ప్రశ్నించారు.

పార్టీ కార్యాలయంపై దాడి జరిగిన విషయాన్ని తెలుసుకుని భారాస నేతలు క్యామ మల్లేశ్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వెంటనే జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డితో కలిసి దాడిలో ధ్వంసమైన ఫర్నీచర్‌ను పరిశీలించారు. దాడిని తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, పార్టీ సీనియర్ నేత చింతల వెంకటేశ్వరరెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నామని వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు.